జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 14 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా



అమరావతిని నోటిఫై చేయడానికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందనే ప్రచారం

దీనికి సంబంధించిన బిల్లును తిరిగి పంపించిందని కూడా వార్తలు

ఇంకా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఎప్పుడైనా బిల్లు ఆమోదం పొందవచ్చని అంటున్నారు

మొత్తానికి ఈ వార్త ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది.

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేయడానికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించిన బిల్లును తిరిగి పంపించిందని కూడా వార్తలు వస్తున్నాయి. న్యాయపరమైన చిక్కులు, నిధులు సమస్యల కారణంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదు. ఇంకా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఎప్పుడైనా బిల్లు ఆమోదం పొందవచ్చని అంటున్నారు. మొత్తానికి ఈ వార్త ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్‌గా నోటిఫై చేయించుకుంటే భవిష్యత్‌లో మార్పులు చేర్పులకు అవకాశం ఉండని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర విడిపోయిన తర్వాత కమిషన్ వేసి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది నాటి టీడీపీ ప్రభుత్వం. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా పెట్టేందుకు అంగీకరించలేదు. దీంతో మూడు రాజధానులు అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వివిధ కారణాలతో మూడు రాజధానుల వ్యవహారం కూడా ముందుకు సాగలేదు. తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడు రాజధానుల వాదనను ప్రజలు తిరస్కరించారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని స్పష్టం చేసింది. అక్కడ అభివృద్ధి పనుల కోసం వివిధ ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. కేంద్రం కూడా దీనికి ఓకే చెప్పింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మళ్లీ మార్చకుండా ఉంటాయా అనే అనుమానం ఉంది. దీంతో భవిష్యత్‌లో ఇలాంటి గందరగోళానికి ఆస్కారం లేకుండా ఉండేందుకు కేంద్రమే ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేలా ప్రయత్నాలు చేస్తోంది.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నోటిఫై చేయాలని కేంద్రానికి కూటమి ప్రభుత్వం బిల్ పంపించింది. 2014 నుంచి గుర్తించాలని పేర్కొంది. ఇలా చేస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని కేంద్రం భావిస్తుందని అంటున్నారు. 2024 నుంచి గుర్తిస్తే అప్పటి వరకు చేసిన ఖర్చులపై కూడా న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పటికే పంపిన బిల్లును తిరిగి వెనక్కి పంపించారని అంటున్నారు. ప్రత్యామ్నాయాలతో బిల్లు పంపించాలని సూచించినట్టు చెబుతున్నారు. తిరిగి వచ్చిన బిల్లుపై చంద్రబాబు సర్కారు న్యాయనిపుణులతో చర్చిస్తోందని అంటున్నారు. దీనికి పరిష్కార మార్గాలను కనుక్కునే పనిలో ఉన్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పూర్తి అయ్యే లోపుపంపిస్తే కేంద్రం అంగీకరించి సభలో ప్రవేశ పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. లేకుంటే మళ్లీ బడ్జెట్ సమావేశాల వరకు ఎదురు - మిగతా3లో



## భూములివ్వకుంటే సేకరణే!

అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం

ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు

సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్

ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి

## ఉదయం విజ్ఞప్తి.. సాయంత్రం రోడ్డు



ఉదయం వినతి.. సాయంత్రానికి రోడ్డు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్..

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక

గ్రామంలోని రోడ్ల పరిస్థితిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇమిడియట్ యాక్షన్

వెంటనే రోడ్డు మంజూరు చేశారు.

**అమరావతి**

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. %దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. - మిగతా3లో



## శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పొంచి ఉన్న ముప్పు

- ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో భద్రత పెంపు
- పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు
- సమాచారాన్ని ఐఎస్ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హోంశాఖ ఒక లేఖ



## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

- జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్
- సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య
- పార్టీలో గ్రూపులు లేవని, తన తరపున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణః
- నాయకత్వ మార్పుపై అధిషా'నం నిర్ణయానికే కట్టుబడి ఉంటానన్న సీఎం సిద్ధరామయ్య



## ఢిల్లీలో ‘తీవ్ర’స్థాయికి వాయు కాలుష్యం

- ‘గ్రాప్-3’ నిబంధనలు అమలు..
- కాలుష్య కోరల్లో దేశ రాజధాని
- 400 దాటిన వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)
- ‘గ్రాప్’ మూడో దశ ఆంక్షలను అమలు చేసిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల బీఎస్-4 డీజిల్ వాహనాలపై నిషేధం

# అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా...

**కడప :** షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది. పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది. తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్స్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది. ఇప్పుడు కంపెనీ తన అనుబంధ సంస్థ సూర్యచక్ర డెవలపర్స్ ద్వారా కొత్తగా మరో రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెడతామని మినహాయింపులు కోరింది. ప్రభుత్వం డిసెంబర్ 2025లో జారీ చేసిన ఊా ఓబ. ఔనీ. 9 ప్రకారం.. 5,000 ఎకరాలకు పైగా కాకుండా కొనుగోలు చేసే భూమికి 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. సూర్యచక్ర డెవలపర్స్ కొనుగోలు చేసిన భూమి విలువ రూ. 1,045 కోట్లు కాగా, దానిపై వచ్చే స్టాంప్ డ్యూటీ పూర్తిగా మాఫీ చేశారు. దీని వల్ల ఆ కంపెనీకి రూ. 105 కోట్ల లాభం ఉంటుంది. షిరిడీసాయికి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ 2021?23 మధ్య అంటే జగన్ హయాంలోనూ ఈ కంపెనీకి సుమారు రూ. 200 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు మాఫీ చేశారు. మొత్తం మీద ఈ కంపెనీకి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 300 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు వచ్చాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత షిరిడి సాయి



ఎలక్ట్రికల్స్ కు 8,365 ఎకరాల భూమి కేటాయించారు. పదేళ్ల కిందట షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే కంపెనీ. తర్వాత భారీ విద్యుత్ కంపెనీగా మారింది. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కడతామని ఒప్పందాలు చేసుకుంది. ఈ కంపెనీ నర్రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి చెందినది. రామయపట్నం వద్ద సోలార్ ప్లేట్లు తయారు చేస్తామంటూ ఓ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండో సోల్ పేరుతో ప్రారంభించింది. పది లక్షల అథరైజ్డ్ క్యాపిటల్‌తో ప్రారంభమైన ఈ కంపెనీ పెద్ద ఎత్తున భూముల్ని తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు కడప నగరానికి ఆనుకుని ఉన్న ఐటీ సెజ్ భూములు.కానీ డీ నోటిఫై చేసి 49.8 ఎకరాలను కేటాయించారు. సోమశిల వద్ద కూడా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. అల్లూరి సీతారామరాజుజిల్లా ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును షిరిడి సాయి సంస్థకు ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో జగన్ ప్రభుత్వం కేటాయించింది. ఇది చట్ట విరుద్ధమని టీడీపీ ఆరోపించింది. ఈ కంపెనీ తీరుపై పవన్ కల్యాణ్ విచారణకు కూడా ఆదేశించారు. శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఫిర్యాదులు ఉన్నాయి. తమ హయాంలో తమ బినామీ అని ప్రచారం చేసినా.. ఇప్పుడు ఆ సంస్థకు పెద్ద ఎత్తున భూములు, రాయితీలు కల్పించడాన్ని వైసీపీ కూడా ప్రశ్నించడం లేదు. ఆ సంస్థకు మద్దతుగానే వైసీపీ ఉంది. అంటే.. రెండు పార్టీలకూ షిరిడిసాయి దగ్గర సంస్థ అని అర్థమవుతోంది. కానీ ఆరోపణలు చేసిన టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# వేమిరెడ్డే ఎందుకు టార్గెట్

**నెల్లూరు :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకు పొలిటిక్స్‌తో సంబంధం లేని వ్యాపారవేత్తగా ఉన్న ఆయన..అందరి వాడిగా ఉంటూ వచ్చారు. 2019లో పొలిటికల్ అరంగేట్రం చేసి వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఎప్పుడైతే ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి..సైకిల్ ఎక్కారో అప్పటినుంచి వేమిరెడ్డి..వైసీపీకి తెగ టార్గెట్ అయిపోయారట. ఒకప్పుడు వైసీపీలో ఆయనకు సన్నిహితులుగా ఉన్న నేతలంతా ఇప్పుడు ప్రత్యర్థులు అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఆర్థికంగా బలవంతుడగా..మంచి పేరున్న లీడర్‌గా ఉన్న వేమిరెడ్డి..సైకిల్ ఎక్కడం తమకు పెద్ద మైనస్ అయిందని వైసీపీ రగిలిపోతోందట. అందుకే నెల్లూరు జిల్లా ఫ్యాన్ పార్టీ లీడర్లే కాదు..వైసీపీ అధినేత జగన్ కూడా ఆయన్నే టార్గెట్ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారడం వల్లే..వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారన్న చర్చ జరుగుతోంది.ఆ మధ్య వేమిరెడ్డి రూ.400 కోట్లతో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి..వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నారు. వైసీపీ నేతలు ఆ క్వార్జ్ ఫ్యాక్టరీ అనుమతులు, వ్యాపారంపై ఓ రేంజ్‌లో విమర్శలు, ఆరోపణలు చేశారు. దీంతో మంచి చేద్దామని..సొంత డబ్బుతో సేవ చేద్దామని ముందుకొస్తే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని హర్ట్ అయిపోయారాయన. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటూ..క్వార్జ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు అప్పట్లోనే ప్రకటించేశారు. ఆ ఇష్యూ తర్వాత సమయం, సందర్భం దొరికిన ప్రతీసారి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టార్గెట్ చేస్తూనే ఉన్నారు వైసీపీ నేతలు. ఆ మధ్య వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి..వేమిరెడ్డి సతీమణి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. ఏకంగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి మీద దాడి జరిగింది. ఆయనపై ప్రశాంతిరెడ్డి కేసు కూడా పెట్టారు. ప్రసన్నకుమార్ రెడ్డి..ప్రశాంతిరెడ్డిపై ఫిర్యాదు చేశారు. వారం రోజుల పాటు అప్పట్లో ఆ ఇష్యూ వేమిరెడ్డి దంపతుల చుట్టే తిరిగింది. తర్వాత వైసీపీ నేతల తీరుపై



విమర్శలు వెల్లువెత్తాయి.ఇక ఇప్పుడు లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి కేసులో..వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్న అరెస్ట్ వ్యవహారం..నెమ్మదిగా వేమిరెడ్డి వైపు మళ్లించే కుట్ర జరుగుతుందని ఆరోపిస్తోంది టీడీపీ. తిరుమల లడ్డూ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ పోలీసుల అదుపులో ఉన్న చిన్న అప్పన్న..ఎంపీ వేమిరెడ్డి పీఏ అంటూ జగన్ చేసిన విమర్శలు చర్చకు దారి తీశాయి. దీంతో వేమిరెడ్డే డైరెక్టుగా మీడియా ముందుకు వచ్చి..వైసీపీ అధినేతకు బిగ్ సవాల్ చేశారు. ఫస్ట్ టైమ్ జగన్ మీద డైరెక్ట్ అటాక్ చేసిన వేమిరెడ్డి..తన మనసు రగిలిపోతోందని..అందుకే..జగన్‌పై కామెంట్లు చేయాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. చిన్న అప్పన్నకు తాను డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనని వేమిరెడ్డి.. అప్పన్న కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే సాయం చేశానన్నారు. సేవాభావంతోనే అప్పన్న కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చినట్లు చెప్పారు. తానేదో తప్పు చేసినట్టు జగన్ మాట్లాడారని మండిపడ్డ వేమిరెడ్డి..తనపై చేసిన ఆరోపణలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలంటూ సవాల్ చేశారు.వైసీపీని వీడినప్పటి నుంచి వేమిరెడ్డి దంపతులు ఇద్దరూ రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. నిలదొక్కుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. ఇటు తమ నియోజకవర్గాల్లోనూ..అటు ప్రజల్లోనూ వారి గ్రాఫ్ పెరుగుతోందే తప్ప..ఎక్కడా మైనస్ కావడం లేదంటూ ప్రత్యర్థులు అసూయ పడుతున్నారట. స్వయంగా చేస్తున్న సాయాలు కొన్నయితే..రాజకీయ నాయకులుగా పనులు కూడా వారి ఇమేజ్‌ను అంతకంతకు పెంచుతున్నాయట. అంతేకాదు..ప్రత్యర్థులు చేస్తున్న పాలిటిక్స్ కూడా వారికే రివర్స్ అవుతున్నాయని అంటున్నారు. అప్పుడు ప్రసన్న కుమార్ రెడ్డి కామెంట్స్ అయినా..ఇప్పుడు జగన్ ఆరోపణలు అయినా..క్వార్జ్ ఫ్యాక్టరీ విషయంలో అయినా.. వేమిరెడ్డికే ప్లస్ పాయింట్ అయింది తప్ప..ఆయన ఇమేజ్‌కు వచ్చిన ఇబ్బందేమి లేదని తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. ఇలా ఇష్యూ ఏదైనా ఏడాదిన్నర కాలంలో వేమిరెడ్డి వైసీపీకి టార్గెట్ అవడం అయితే పొలిటికల్ హాట్ టాపిక్‌గా నడుస్తోంది.

# మళ్లీ మొదటికొచ్చిన రాజీనామాలు

ఏలూరు

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో రాజీనామాల వ్యవహారం ఒక అంతులేని న్యాయ పోరాటంగా మారుతోంది. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ పలువురు ఎమ్మెల్సీలు కోరుతుండగా, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. హైకోర్టు సింగిల్ బెంచ్ గడువు విధించడంతో ఈ వివాదానికి తెరపడుతుందని భావించిన తరుణంలో, ఛైర్మన్ అనూహ్యంగా అప్పీల్ దాఖలు చేయడం ద్వారా ఈ ఎపిసోడ్‌కు కొత్త ట్విస్ట్ ఇచ్చారు. దీంతో ఇప్పట్లో రాజీనామాల ఆమోదం ఉండకపోవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి.దాదాపు ఏడాది క్రితం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన జయమంగళ వెంకట రమణ తదితరులు, తమ లేఖలను ఛైర్మన్ ఆమోదించడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్, నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు మోషేన్ రాజు రాజీనామా చేసిన సభ్యులను పిలిపించి, వారి వివరణ తీసుకున్నారు. దీంతో రాజీనామాల ఆమోదం లాంఛనమే అని అంతా భావించారుకానీ, ఇక్కడే అసలు కథ మొదలైంది. స్పీకర్ లేదా ఛైర్మన్ నిర్ణయాధికారాల్లో న్యాయస్థానాలు కాలపరిమితిని విధించలేవన్న వాదనతో మోషేన్ రాజు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన వేసిన ఈ పిటిషన్, రాజీనామాల ప్రక్రియను మళ్లీ నిలిపివేసింది. ఫిరాయింపుల చట్టం లేదా రాజీనామాల ఆమోదం విషయంలో అసెంబ్లీ స్పీకర్ లేదా మండలి ఛైర్మన్‌కు ఉండే విశేష అధికారాలుంటాయి. అయితే వాళ్లు నిర్ణయం తీసుకోకుండా నిరవధికంగా జాప్యం చేస్తుంటే న్యాయస్థానాల జోక్యం చేసుకోవడం మరో అంశం. గతంలో సుప్రీంకోర్టు నిర్ణీత గడువులోగా శాసనసభాధిపతులు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అయితే, తన పరిధిలోని అంశాల్లో కోర్టు గడువు విధించడం సరికాదన్నది ఛైర్మన్ వాదనగా కనిపిస్తోంది. ఈ సాంకేతిక అంశాన్ని అడ్డం పెట్టుకుని రాజీనామాల ఆమోదాన్ని మరింత ఆలస్యం చేయడమే వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పరిస్థితి ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. వాళు రాజకీయంగా వేరే పార్టీలో చేరాలన్నా, సాంకేతికంగా ఇంకా మండలి సభ్యులుగానే కొనసాగుతుండటం వారికి ఇబ్బందికరంగా మారింది. రాజీనామా ఆమోదం పొందితే, ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ, ఈ జాప్యం వల్ల ఆ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. కోర్టు తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. అక్కడ కూడా వెంటనే తీర్పు రాకపోతే, ఈ వ్యవహారం నెలల తరబడి సాగే అవకాశం ఉంది.మండలిలో ప్రస్తుతం ఉన్న బలాబలాలు, భవిష్యత్తులో జరగబోయే మార్పులను దృష్టిలో ఉంచుకునే ఈ జాప్యం జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. రాజీనామాలను వెంటనే ఆమోదిస్తే, అధికార కూటమికి రాజకీయంగా మైలేజ్ దక్కే అవకాశం ఉంది. అందుకే, న్యాయపరమైన చిక్కులను చూపిస్తూ, ఈ ప్రక్రియను సాధ్యమైనంత వరకు సాగదీయడమే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది.మొత్తానికి, హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు తర్వాత సానుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన ఎమ్మెల్సీలకు, ఛైర్మన్ అప్పీల్ నిర్ణయం శరాఘాతంలా తగిలింది. ఈ వ్యవహారం న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లినందున, ఇక ఇప్పట్లో తెగేలా లేదు. డివిజన్ బెంచ్ ఎలాంటి తీర్పు ఇస్తుంది? రాజీనామాలపై ఛైర్మన్ అంతిమ నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారు? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు. అప్పటి వరకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు నిరీక్షణ తప్పదు.

## భూములివ్వకుంటే సేకరణే!

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీరకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర?యం తీసుకుంటామని తెలిపారు. తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర?యిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

## ఉదయం విజ్ఞప్తి.. సాయంత్రం రోడ్డు

-మొదటిపేజీ తరువాయి

ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా

-మొదటిపేజీ తరువాయి

చూడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. టీడీపీ వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్నాయి. కేంద్రానికి బిల్లు పంపిన సంగతిని మాత్రం ఇప్పటికే ప్రకటించారు. పీ క్యాబినెట్ మే 19, 2025న అమరావతిని రాజధానిగా గుర్తించే రెజల్యూషన్ ఆమోదించి, కేంద్రానికి పంపింది. ఈ రెజల్యూషన్‌లో 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయాన్ని పేర్కొంటూ, 2024 తర్వాత అమరావతిని ఏకైక క్యాపిటల్‌గా చట్ట చేయానలని కోరుతున్నారు. కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది. కేంద్రం 2014 చట్టం సెక్షన్ 5(2)ను సవరించే బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ బిల్లు అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తిస్తూ, భవిష్యత్ ప్రభుత్వాలు రాజధాని మార్చకుండా రక్షణ ఇస్తుంది. అయితే, రెట్రోస్పెక్టివ్‌గా 2014 నుంచే అమరావతిని గుర్తించాలా లేక 2024 నుంచా అనే టెక్నికల్ ఇష్యూస్ వల్ల ఆలస్యమవుతోంది. యూనియన్ లా మినిస్ట్రీ డ్రాఫ్ట్ బిల్లుపై కొన్ని ప్రశ్నలు లేవ ని, సరైన లీగల్ జస్టిఫికేషన్‌తో మళ్లీ సమర్పించమని చెప్పింది.నవంబర్ 22, 2025న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. డ్రాఫ్ట్ బిల్లు యూనియన్ లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది. ఈ బిల్లు యూనియన్ క్యాబినెట్ ముందుకు రానుందని, తదుపరి పార్లమెంట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బిల్లు చర్చించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని అధికారుల అంచనా.

## సంక్రాంతి పండుగకు భారీగా ట్రైన్స్

**విజయవాడ :** సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సాధారణంగా టికెట్లు దొరకని ఈ సమయంలో.. ఈ రైళ్లు ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తాయి. సికింద్రాబాద్-అనకాపల్లి (జనవరి 4, 11, 18 తేదీల్లో), హైదరాబాద్-గోరఖ్‌పూర్ (జనవరి 9, 16, 23 తేదీల్లో) రూట్లలో ఈ రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లకు విజయవాడ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ వంటి స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకుని ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.సంక్రాంతి పండుగ సమయంలో రైలు ప్రయాణం అనేది తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు పెద్ద సవాలు. హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో ఉద్యోగాలు చేసేవారు అధిక సంఖ్యలో తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో.. ఆ సమయంలో రైలు రిజర్వేషన్ టికెట్స్ దరొకడం చాలా కష్టంగా ఉంటుంది. ఒక వేళ బుక్ చేసుకున్నా.. వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం సాధారణంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ముందస్తుగా కొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ముఖ్య ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ వంటివి) అనుసంధానం చేస్తూ ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఈ రైళ్ల షెడ్యూల్ వివరాలను రైల్వే ప్రకటించింది. అందులో ఒకటి.. సికింద్రాబాద్- అనకాపల్లి మధ్య స్పెషల్ (07041/07042) ట్రైన్. రైలు నంబర్ 07041 సికింద్రాబాద్- అనకాపల్లి వరకు.. 2026 జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 4, 11, 18 తేదీల్లో ఈ రైలు నడుస్తుంది. రైలు నంబర్ 07042 అనకాపల్లి- సికింద్రాబాద్ వరకు.. 2026 జనవరి నెలలో సోమవారాలు అంటే జనవరి 5, 12, 19 తేదీల్లో నడుస్తుంది.ఇక హైదరాబాద్-గోరఖ్‌పూర్ స్పెషల్ (07075/07076) ట్రైన్ విషయానికి వస్తే.. రైలు నంబర్ 07075 హైదరాబాద్- గోరఖ్‌పూర్ వరకు.. జనవరి నెలలో శుక్రవారాల్లో అంటే జనవరి 9, 16, 23 తేదీల్లో నడుస్తుంది. రైలు నంబర్ 07076 గోరఖ్‌పూర్ ? హైదరాబాద్ మధ్య.. జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 11, 18, 25 తేదీల్లో నడుస్తుంది.మచిలిపట్నం- అజ్మీర్ మధ్య స్పెషల్ (07274/07275) ట్రైన్.. రైలు నంబర్ 07274 మచిలీపట్నం- అజ్మీర్ వరకు.. ఈ రైలు 2025 డిసెంబర్ 21వ తేదీన (ఆదివారం) ప్రయాణిస్తుంది. రైలు నంబర్ 07275 అజ్మీర్-మచిలీపట్నం వరు.. ఈ రైలు 2025 డిసెంబర్ 28వ తేదీన నడుస్తుంది.ఈ ప్రత్యేక రైళ్లు పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతాయి. ఉదాహరణకు.. సికింద్రాబాద్-అనకాపల్లి రూట్‌లో ఇవి గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్ వంటి స్టేషన్లలో ఆగుతాయి. అదేవిధంగా.. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక రైళ్లు మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బాసర్, ధర్మాబాద్, నాందేడ్, పర్భాని, జాల్నా, సంభాజీనగర్, మన్మాడ్, భుసావల్, భోపాల్, ఉజ్జయిని వంటి అనేక కీలక స్టేషన్‌లలో స్టాప్‌లు కలిగి ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే స్పష్టం చేసింది.రైల్వే అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థమే ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తెలిపారు. రద్దీని బట్టి భవిష్యత్తులో మరిన్ని రైళ్లను నడిపేందుకు చర్యలు చేపడతామని కూడా హామీ ఇచ్చారు. పండుగకు ముందుగానే ఈ ప్రత్యేక రైళ్లలో టికెట్లను రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు

## ఆ రెండు జైళ్లు వీఐపీలు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు?విజయవాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు?అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్‌కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్‌చల్ మొదలైంది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి , కడప జైళ్లలోనే ముఖ్య నిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది.

# గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సభ కార్యక్రమం




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 13 :** విద్యార్థులకు చదువులతో పాటు క్రీడల అవసరమని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఒక వారం రోజుల కార్యక్రమం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థుల కోసం కరస్పాండెంట్ కె సోమశేఖర్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు రఫీ పిఈటి మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో ముగింపు సభలో శనివారం నాడు ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష విచ్చేసి విజేతలకు ఛాంపియన్ ట్రోఫీ జ్ఞాపికను బహుమతి ప్రధానం చేశారు ఒక వారం రోజులపాటు విద్యార్థులకు జూనియర్స్ గా సీనియర్స్ గా బాల బాలికలను విభజించి కోకో, త్రో బాల్, చెస్, కబాడీ, టెన్నికాయ్, షటిల్ మొదలగు క్రీడల పోటీలు మరియు సాంస్క ృతిక కార్యక్రమంలో నిర్వహించారు. ముగింపు సభా వేదికగా అపుస్మా అధ్యక్షుడు భాష మాట్లాడుతూ నేడు ఆళ్లగడ్డ చదువుల గడ్డగా మరియు క్రీడలగడ్డగా జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు శారీరిక మానసిక ఉల్లాసము క్రమశిక్షణ దేశభక్తి ఐక్యత అంకితభావం పెంపొందుతాయని విద్యార్థులను కేవలం ర్యాంకుల కోసం కాకుండా వారిలో ఉన్న స ృజనాత్మ శక్తి వెలికి తీసి తల్లిదండ్రుల కలలు సహకారం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే విద్యాసంస్థల యొక్క సేవా లక్ష్యం మరియు దేశాభివ ృద్ధికి తోడ్పడిన వారు అవుతారు అని తెలియజేశారు.

# అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 13 :** రాష్ట్ర మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు ఆళ్లగడ్డ పట్టణ మున్సిపాలిటీకి రావడం జరిగింది.అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నం నందు జరగనున్నాయి. ముఖ్య ఉద్దేశ్యం ఈనెల 30వ తేదీ నుంచి జనవరినెల నాలుగో తేదీ వరకు జరిగే మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు నాగరాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మున్సిపాలిటీలు పర్యటనలో భాగంగా ఆళ్లగడ్డ పట్నానికి రావడం జరిగింది మరియు ఆళ్లగడ్డ పట్టణ ప్రధాన కార్యదర్శి తల్లా శ్రీనివాసులు అధ్యక్షత వహించి ఈరోజు జరిగే సమావేశాన్ని జయప్రదం చేశారు.ఉమామహేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో 4 లేబర్ కోడలను అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బిల్లు పాసు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటల పని విధానానికి స్వాగతం పలుకుతున్నారని దేశ ప్రధాని మోడీ గారు దుర్మార్గమైన చట్టాలను ప్రవేశపెడితే రాష్ట్ర కుటుంబము చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఉద్యోగస్తులకు, కార్మికులకు ప్రజలకు క్షేమము మరచిఇబ్బందులకు గురి చేసే లేబర్ కోడ్లను నియమించి అన్ని శాఖలను కూడా ప్రైవేటీకరణ చేయాలని ఆర్టీసీ ఆవరణలను ప్రైవేటీకరణ చేయాలని ఉద్యోగులకు, అన్ని శాఖల కార్మికుల కుపి.ఆర్.సిలు అన్ని శాఖల కార్మికులకుఇవ్వకుండా ఇచ్చిన జీతాన్ని తీసుకొని పనిచేసే విధంగా కట్టు బానిసలుగా చేయాలి అనే ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తూ ఉన్నది మోడీకి తలవగి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేకుండా మరియు కొంటామన్న ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెట్టడం కమీషన్ వ్యాపారస్తులను బలపరిచి రైతుల నాశనాన్ని కోరారుఅకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెప్పి ఆదుకోకపోవడం విఫలమయ్యారనివిఫలమయ్యారనిగత ప్రభుత్వంలో జీతాలు పెంచక ఎన్నో అవస్థలు అవలంబిం చారని ఈ ప్రభుత్వం అన్ని శాఖల పరంగా కాంట్రాక్టు కార్మికులను పర్మిట్ చేస్తామని చెప్పి ఆ ఊసే లేదని 60 నుంచి 62 సంవత్సరాల వరకు రిటైర్మెంట్ సర్వీసు విధానాన్ని నిర్వహణలో నిర్వహించే విధంగా చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని మున్సిపాలిటీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేవని మున్సిపాలిటీ రంగంలో పనిచేసే కార్మికులు వేయాప్రాసులు పడి ప్రజల యొక్క ఆరోగ్యాలను మనసులో ఉంచుకొని మంచి సేవలు అందిస్తూ మున్సిపాలిటీ శాఖలో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో త్యాగాలకు ముందుండి చేస్తున్న కార్మికులను ప్రభుత్వము మరిచిందని ఇప్పటికైనా ప్రభుత్వము కళ్ళు తెరిచి దుర్మార్గమైన నాలుగు కోడ్లను రద్దు చేయాలని ఎన్నో పోరాటాల ద్వారా కార్మికుల యొక్క జీవోలను సాధించుకున్నారు.పాత విధానాలను అవలంబించి కార్మికులను ఆదుకోవాలని లేని పక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని అవసరమైతే నిరవధిక సమ్మెలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ అఖిలభారత మహాసభలలో తప్పక నిర?యాలు తీసుకుంటామని మా ఐక్యతను పోరాటాల ద్వారా చూపుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ 4 లేబర్ కోడులను రద్దు చేస్తూ ఎంతోమంది కార్మికులు ప్రాణాలు వదిలి అందరి కోసము ఈ జీవోలను సాధించుకున్నారు. పాత జీవోలను అమలు చేయాలని ఉమామహేశ్వరరావు రాష్ట్ర మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

# బధిరులకు అండగా బాపట్ల ఎమ్మెల్యే

### వారి సంక్షేమానికి 90 మంచాలు అందజేసిన నరేంద్ర వర్మ



**బాపట్ల డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో ఉన్న బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తన స్వఛరేద సేవా సంస్థ ద్వారా రూ.6 లక్షల విలువైన 90 మంచాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మంచాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బధిర విద్యార్థులు కటిక నేలపై పడుకుంటున్నారని నా ద ృష్టికి వచ్చిందన్నారు చలికాలం అవటం వలన వారికి తగిన సౌకర్యవంతంగా నిద్రించేందుకు ఈ మంచాలు తమ సొంత నిధుల నుంచి అందజేశామన్నారు సౌకర్యవంతమైన వసతి పొందేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, భవిష్యత్తులో కూడా ఇ లాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వసతి పొందినప్పుడే వారి సర్వాంగ అభివ ృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పాఠశాల నిర్వాహకులు, ఉపా ధ్యా యులు ఎమ్మెల్యేకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ మంచాల అందజేతతో విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలిగిందని వారి ముఖాల్లో ఆనందాన్ని చూసి ఎంతో ఆత్మసంత ృప్తి కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రవరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి ప్రమోద్.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 13 :** రుద్రవరం పోలీస్ స్టేషన్ ను ఆళ్లగడ్డ డిఎస్పి కె,ప్రమోద్ శనివారం తనిఖీ చేశారు.ఇందులో భాగంగా రికార్డులను, కేసులను పరిశీలించి సూచనలు చేసి సిబ్బందితో మాట్లాడి, మెరుగైన పోలీసింగ్ చేయాలని బాధితులకు సత్వర న్యాయం చేయాలని బీట్ వ్యవస్థను పటిష్టం చేయాలని మొదలైన జాగ్రత్తలు సిబ్బందికి సూచించారు. నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రాత్రి సమయాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్ర మంలో సిరివెళ్ల సీఐ దస్తగిరి బాబు, ఎస్సై మహమ్మద్ రఫీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఈరోజు మా గారాల చిన్నారి దేవిశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఈరోజు జన్మదినపుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మా గారాల చిన్నారి దేవిశ్రీకి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ చిన్నారితల్లిని నా మనసూర్తిగా దీవించడం జరిగినది. ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బులితన కూతురు ఆయురారోగ్యాలతో ఆ ఇంటిలిపాటు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు బాగుండాలని తన కుటుంబ సభ్యులు లిసరస్వతిలిహేమ సుప్రియలివిశ్వరూపాచారిలిఆదిలక్ష్మిలిదేవేంద్ర చారిలిలక్ష్మీదేవి అఖిలాచారి యోగిరాముపార్వతి చింటూపండుఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న దేవిశ్రీకి శుభాకాంక్షలు తెలియ జేయడమైనది

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా పామిడి భోగేశ్వర దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మనూరు ఈశ్వర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ వ ృద్ధులకు దుప్పట్లు మరియు అల్పాహారం పంపిణీ చేసిన పామిడి టిడిపి సీనియర్ నాయకులు డీలర్ పశువుల శ్రీరాములు మరియు భోగేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పశువుల రామలక్ష్మి మరియు జనసేన రాము ..

# డ్రైనేజ్ సమస్య తో సతమతవున్న అంగన్వాడీ చిన్నారులు పట్టించుకొని పంచాయతీ అధికారులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** కూడేరు మండలం మరుట్ల 3 వ కాలనీలో స్థానిక ఆర్ డి టి స్కూల్ లో అంగన్వాడీ కార్యాలయం నిర్వహిస్తున్నారు.అలాగే గంగమ్మ తల్లి దేవాలయం కూడా ఉంది అని మా పిల్లలు అంగన్వాడీ స్కూల్ కు వెళ్లినప్పుడు పక్కనే ఉన్న డ్రైనేజీ లో పేరుకుపోయిన మురుగు నీరు దుర్వాసన వస్తుందని పిల్లల తల్లి తండ్రులు అలాగే స్థానిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ లో మురుగు ను తొలగించి చిన్న పిల్లలను దోమల బారినుండి రక్షించాలని స్థానికులు,విద్యార్థుల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేత్రపర్వంగా అయ్యప్పస్వామి 35వ గ్రామోత్సవం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి అయ్యప్ప 35 వ గ్రామోత్సవం శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో కనుల పండువగా సాగింది. అయ్యప్పకు వేకువ జామునే అభిషేకాలు అర్చనలు జరిగాయి. అయ్యప్ప దేవస్థానం నుండి పామిడి పురవీదుల గుండా మెయిన్ బజార్ బీసీసీ రోడ్ ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది . దీక్ష చేపట్టిన అయ్యప్ప మాలదారులు మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి పాటలు పాడుతూ ఉత్సవాన్ని ముందుకు సాగించారు. అయ్యప్ప ఆలయం దగ్గర అగ్నిగుండ ప్రవేశం జరిగింది అయ్యప్ప స్వాములు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా పామిడి భోగేశ్వర దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మనూరు ఈశ్వర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ వ ృద్ధులకు దుప్పట్లు మరియు అల్పాహారం పంపిణీ చేసిన పామిడి టిడిపి సీనియర్ నాయకులు డీలర్ పశువుల శ్రీరాములు మరియు భోగేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పశువుల రామలక్ష్మి మరియు జనసేన రాము

# కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర కు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



**తుగ్గలి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రస్తుత కూటమి ప్రభుత్వం పార్టీ అభివ ృద్ధి కొరకు కృషి చేస్తున్న తుగ్గలి నాగేంద్ర సేవలను గుర్తించి కర్నూలు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా తుగ్గలి నాగేంద్ర ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తీర్వలు జారీ అయ్యాయి. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా తుగ్గలినాగేంద్ర ను ఎన్నిక చేసినందుకు తుగ్గలి మండల పరిధిలోని టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, క ృష?య్య, తిమ్మప్ప, బోలం మల్లీ, బోల రంగస్వామి,శాలువా కప్పి పూలదండలతో సన్మానించి, అభినందించారు

# యాచాకులకు క్రిస్మస్ కానుక చీరలు పంపిణి



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** హైదరాబాద్ లో రైల్వే ఉద్యోగం చేస్తున్న దేవరాజు ఆర్థిక సహాయంతో డోన్ రైల్వే స్టేషన్ లో ఉన్న అభాగ్యులకు క్రిస్మస్ కానుకగా జాన ప్రభాకర్ చేతుల మీదుగా చీరలు పంపిణి చేశారు. జానప్రభాకర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే క్రీస్తు ప్రేమ చూపించాలి ప్రతి ఒక్కరికి మన సంతోషం ఇతరులతో పంచుకోవాలి అనే ఉద్దేశంతో దాతల సహాయ సహకారాలతో నిరుపేదలకు నూతన వస్త్రములు ప్రతి యేటా క్రిస్మస్ మాసంలో ఇవ్వడం జరుగుతుంది.

# యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుత్తి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు



**గుత్తి డిసెంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ గారి జన్మదిన సందరరేగా గుంతకల్లు పట్టణం నందు ముందుగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాల వేసిన అనంతరం వారి చేత కేక్ కటింగ్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా ఎన్నో మరెన్నో జరుపుకోవాలని అలాగే మీరు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను అని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యుడు యర్రగుడి రమేష్, గుత్తి ఆర్ఎస్ 6వ వార్డ్ యువనాయకుడు రాజా, బేతపల్లి యువనాయకుడు లాలు స్వామి మరియు వారి మిత్ర బ ృందం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...

# మండిపల్లి సోదరుల ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి పరుగులు

తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** గ్రామంలోని గ్రామీణ రోడ్లు నిర్మాణానికి 4.64 కోట్ల రూపాయలతో రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు మండల టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన ఈ రహదారుల అభివ ృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గ్రామంలోని మల్లేం వాండ్ల పల్లి నుండి మాధవరం కస్ప 2.05 కోట్లు, కురవ పల్లె నుండి సైకాంవాండ్లపల్లి కు 2.59 కోట్లు, తొందరలో పనులు ప్రారంభించి, రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాధవరం గ్రామానికి అన్ని విధాల సహకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కు మాధవరం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ నాయకులు కసినేని వీరమల్లు నాయుడు, పేయల రెడ్డయ్య నాయుడు,మల్లిశెట్టి మనోహర్, బూత్ కన్వీనర్ మల్లికార్జున, ఐటిడిపి మండల అధ్యక్షుడు రామ్మోహన్, పేయల మధు, పేయల జయ, గ్రామ ముడి మన్మోహన్ నాయుడు, టిడిపి గ్రామ నాయకులు , ఐటిడిపి కసినేని నాగేంద్ర నాయుడు, టిడిపి గ్రామ కార్యనిర్వాహక కార్యదర్శి వై.సునీల్ రాయల్, సురేంద్ర, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కి బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు

భారత ప్రజాస్వామ్యం ప్రమాదములో పడుతుంది

మేలుకో యువత, ప్రశ్నించు



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** 14 వ తేదీ న న్యూ ఢిల్లీ లో నిరాంలీల మైదానములో మల్లికార్జున ఖర్గే గారు, రాహుల్ గాంధీ, నాయకత్వములో జరిగే ఓట్ చోర్ గద్ది చోడ్ మహార్యాలీకి డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి ఆధ్వర్యంలో ఢిల్లీ కి బయలు దేరడం జరిగింది.ఓట్ల దొంగ గద్దె దిగు అనే నినాదముతో దేశావ్యాపీతంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ర్యాలీకి వెళ్లడం చాలా సంతోషమని, ఈ దేశానికీ కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా లు వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రతి చోట ఓట్ల చోరికి పాల్పడుతున్నారని అధికారం చేపడుతున్నారని కావున ప్రస్తుతం భారత ప్రజాస్వామ్యం ప్రమాదములో పడుతుందని అందుకు యువత మేలుకోని ప్రశ్నించే గొంతుక కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది & కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జిడాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, జిల్లా స్పోక్స్ పర్సన్ ఎన్. జయరాం, డిసిసి ఉపాధ్యక్షులు షేక్ రజాక్, డోన్ పట్టణ అధ్యక్షులు వై శేఖర్, బేతంచెర్ల మండల అధ్యక్షులు డి. రామాంజనేయులు, డిసిసి కార్యదర్శి పి శివరాం,జిల్లాసోషల్మీడియా కన్వీనర్ సి మధు,యూత్ కాంగ్రె స్ నాయకులు , మహమ్మద్ నవీద్,తదితరులుబయలు దేరారు.

# రాజంపేట అభివృద్ధిపై ఆకేపాటికి చమర్తి సవాల్

ఆకేపాటి బహిరంగ చర్చకు సిద్ధమా - చమర్తి జగన్ మోహన్ రాజు


తక్షణమే వైకాపా ఎంపీ,ఎమ్మెల్యే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్



**రాజంపేట డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** వైకాపా నాయకులే రాజంపేటకు పట్టిన దరిద్రం అని చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.వైకాపా నాయకుల అహంకారం, పెత్తందారితనం,స్వార్థ వైఖరి కారణంగానే రాజంపేట అభివ ృద్ధిలో వెనుక పాటుతనం ఏర్పడింద న్నారు. శనివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ ప్రజల మధ్య ప్రాంతీయ విభేదాలు రేకెత్తించవద్దని,అన్ని అర్హతలు కలిగిన రాజంపేటకు ద్రోహం చేసింది వైకాపా కాదా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అని ప్రశ్నించారు.అదేవిధంగా రాజంపేట జిల్లా కేంద్రం విషయంలో గత వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, ప్రజలకు క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన గళం విప్పాలన్నారు.మోసం చేసిన వైసిపి పార్టీ లో కొనసాగుతూ,అదే కండువాతో మళ్ళీ జిల్లా కేంద్రం కోసం మద్దతు ఇవ్వడం చూస్తుంటే మరి ఈ తెగువ అధికారం లో ఉన్నప్పుడు ప్రదర్శించింటే బాగుండేది అని,అభివ ృద్ధి లేకుండా చేసి అదే సాకుగా చూపి రాజంపేట హోటు కోసిన ఘనత వైసీపీదే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బారాజు, ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ రాజు, సొసైటీ డైరెక్టర్ పరశురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా అయ్యప్పస్వామి 35వ గ్రామోత్సవం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** పామిడి అయ్యప్ప 35 వ గ్రామోత్సవం శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో కనుల పండువగా సాగింది. అయ్యప్పకు వేకువ జామనే అభిషేకాలు అర్చనలు జరిగాయి. అయ్యప్ప దేవస్థానం నుండి పామిడి పురవీదుల గుండా మెయిన్ బజార్ బీసీసీ రోడ్ ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది . దీక్ష చేపట్టిన అయ్యప్ప మాలదారులు మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి పాటలు పాడుతూ ఉత్సవాన్ని ముందుకు సాగించారు. అయ్యప్ప ఆలయం దగ్గర అగ్నిగుండ ప్రవేశం జరిగింది అయ్యప్ప స్వాములు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 16వ రోజు అంతర్జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు



**ఎమ్మిగనూరు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):** శ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందరరేగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానం లోస్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం16వ రోజు అంతర్జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లోఉత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న అపెక్స్--11 ఆటగాడు ప్రభాకర్ కుమాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ను టిడిపి నాయకులు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండ నరసప్ప,డైరెక్టర్ నవీన్ అందజేశారు,ఈ కార్యక్రమం లో సోగనూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు జగదీష్,కార్యక్రమ కార్యదర్శులురంగస్వామి గౌడ్, సురేష్ చౌదరి, హరి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో క్రీడా స్టేడియం ఏర్పాటుకు అడుగులు

మూడు ఎకరాల విస్తీర?ంలో స్టేడియం ఏర్పాటు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి

సహకారంతో అభివ ృద్ధి పనులకు శ్రీకారం





**రాయచోటి డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ప్రత్యేక సహకారంతో రాయచోటి పట్టణంలో ఆధునిక క్రీడా స్టేడియం ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలోని మూడు ఎకరాల విస్తీర?ంలో ఉన్న భూమిలో ల్యాండ్ సర్వే పనులను సంబంధిత అధికారులు చేపట్టారు.భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని ఉత్తమ డిజైన్తో, ఆధునిక సౌకర్యాలు కలిగిన స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ వసతులు అనుకూలమైన ఏర్పాట్లు కల్పించేలా స్టేడియం రూపకల్పన చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రాయచోటి యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందించే దిశగా ఈ స్టేడియం కీలకంగా మారనుందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని వారు వెల్లడించారు.

# నకిలీ మొక్కజొన్న సీడ్ తో మోసపోయిన రైతులను ఆదుకోవాలి

**అధిక దిగుబడి సాకుతో కావేరి నకిలీ మొక్కజొన్న సీడ్ ఇచ్చి రైతులను మోసం చేసిన డీలర్,సబ్ డీలర్ లను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: సిపిఐ**

**గోనెగండ్ల డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ) :** గోనెగండ్ల మండ లంలో అమాయకుల రైతులను ఆసరాగా చేసుకొని అధిక దిగుబడి సాకు పేరుతో కావేరి నకలి మొక్కజొన్న సీడ్ ను ఇచ్చి రైతులను మోసం చేసిన డీలర్ నబిషా మరియు సబ్ డీలర్ మహేష్ లను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసులను నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్నజిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు తెలిపారు.అనంతరం ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోనెగండ్ల లో మొక్కజొన్న సాగు పేరుతో కావేరి మొక్కజొన్న డీలరు, సబ్ డీలర్ ఇద్దరు కలిసి అమాయక ఐదు మంది రైతులను ఆసరుగా చేసుకుని తమ కావేరి మొక్కజొన్న సీడును తీసుకుని పంట వేస్తే ఎకరాకు 30 క్వింటాలు దిగు బడి వస్తుందనీ పైగా ఆ పంట ను మేమే కింటానికి 3600 ప్రకారంగా కొనుగోలు చేస్తా మని చెప్పి అగ్రిమెంట్ చేసుకో వడం జరిగిందని, ఆ రైతులు నమ్మి కావేరి మొక్కజొన్న సీడ్ తీసుకుని తమ దగ్గర ఉన్న





పొలం కాదని మరింత పొ లాన్ని కౌలుకు తీసుకుని రైతులు ఎకరాకు లక్ష రూపా యలు పెట్టుబడితో పంట వేయడం జరిగిందని,కానీ ఆ పంట ఇప్పటి వరకు కేవలం మోకాలు ఎత్తు కూడా పెరగకపోవడం వల్ల మోసపోయామని గ్రహించి, ఆ డీలర్లు కావేరి నకలి మొక్కజొన్న సీడ్ ఇచ్చి మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డీలర్ల చేతిలో మోసపోయామని ఆ రైతులు చేసేదేం లేక అప్పుల పాలై తమకు ఆత్మహత్యల తప్ప మరో మార్గం లేదని కాబట్టి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అమాయక రైతులను మోసం చేస్తున్న వివిధ కంపెనీల విత్తన మరియు సీడ్ డీలర్ల పై ఉక్కు పాదం మోపాలని వారు తెలిపారు.కాబట్టి నకిలీ సీడ్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గోనెగండ్ల సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు మాలిక్, నష్టపోయిన రైతులు రంగస్వామి,ఉరుకుందు, రమేష్, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఐక్యత చంద్రబాబు అనుభవం లోకేష్ విజన్ ఫలితం కాగ్నిజెంట్ పెట్టుబడి.

**ఐటీ హబ్‌గా విశాఖలో కాగ్నిజెంట్ కార్యకలాపాలకు శుభారంభం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ % కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి దూరద ృష్టి, ద ృఢసంకల్ప నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటీ రంగంలో వేగంగా ముందుకెళ్తోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా అభివ ృద్ధి చేసే దిశగా మరో కీలక మైలురాయిగా కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం కావడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. ?3,740.31 కోట్ల భారీ పెట్టుబడులతో కాగ్నిజెంట్ సంస్థ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా సుమారు 41,967 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు




కల్పించబడనున్నట్లు మంత్రి వివరించారు.యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు రాష్ట్రంలోనే అందుబాటులోకి రావడం, గ్లోబల్ ఐటీ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడం కూటమి ప్రభుత్వం ఐక్యత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అనుభవం, ఐటీ మంత్రి నారా లోకేష్ గారి విజనరీ ఆలోచనలకు నిదర్శనమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రశంసించారు. ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో, సులభ వ్యాపార విధానాలు (%ఋఒంవ శీట ఐశీఱఅస్త్ర దీబంఱఅవం౦%), మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్థాయి ఐటీ గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో కాగ్నిజెంట్ వంటి సంస్థల రాక కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని ఐటీ, ఎలక్ట్రానిక్స్, స్టార్టప్ సంస్థలు రాష్ట్రానికి రావడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం, సమగ్ర అభివ ృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాగ్నిజెంట్ సంస్థ యాజమాన్యానికి, ఐటీ శాఖ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా జరిగిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని శోభాయాత్ర





**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణంలో ఈరోజు శ్రీనివాసుని శోభాయాత్ర ఘనంగా జరిగింది. ఉదయం ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపల్ హైస్కూల్ మైదానం వరకు నిర్వహించిన శోభాయాత్రలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కోలాట న ృత్యాలతో ఆకట్టుకున్నారు. భజన బ ృందాలు, తప్పెట్లు, స్వామి వేషధారణలతో శోభాయాత్ర భక్తిమయంగా సాగింది. అనంతరం మున్సిపల్ హై స్కూల్ మైదానంలో సాయంకాలం వేదమంత్రోచ్చారణలు, అన్నమాచార్య సంకీర్తనలతో శ్రీనివాస స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానముల వారి నేత ృత్వంలో శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, సప్తశైల వాసుడైన శ్రీపతి శ్రీ శ్రీనివాస స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం మైదుకూరు రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపల్ హై స్కూల్ మైదానం వరకు శోభాయాత్ర సాగింది. నాలుగు వ ృషభరాజములు, నాలుగు అశ్వములు, భజన బ ృందాలు, మహిళల కోలాట న ృత్యాలతో శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం సాయంత్రం మున్సిపల్ హై స్కూల్ మైదానంలో వేదమంత్రోచ్చారణలు, అన్నమాచార్య సంకీర్తనలతో స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదం, అన్నప్రసాదం పంపిణీ చేయనున్నారు.

# పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఆదోని ప్రత్యేక జిల్లా కావాలి.

**నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన డాక్టర్ అసోసియేషన్.**




**ఎమ్మిగనూరు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం 4వ రోజు శనివారం ఎమ్మిగనూరులో చేపట్టిన నిరాహార దీక్షకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మద్దతు ప్రకటించారు. అధ్యక్షులు డాక్టర్ శిల్ప, సెక్రటరీ డాక్టర్ కార్తీక్, ఇతర సీనియర్ వైద్యులు మాలకొండయ్య, డాక్టర్ హేమంత్, డాక్టర్ మనోజ్ దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అభివ ృద్ధి చెందాలంటే తప్పనిసరిగా ఆదోని ప్రత్యేక జిల్లా కావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ సభ్యులు సత్య రెడ్డి, శేఖర్, అఫ్రిద్, రఘు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షునిగా నాగార్జున రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 13 :** ఆళ్లగడ్డ తాలూకా ఏపీ ఎన్జీవోస్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఏ.పీ. ఎన్జీవోస్ రాష్ట్ర సహాధ్యక్షులు వంగల దస్తగిరి రెడ్డి చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్లను స్వీకరించారు. తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ గా నాగార్జునరెడ్డి, జనరల్ సెక్రటరీగా బాలస్వామి అసోసియేట్ ప్రెసిడెంట్ గా సుజాత వైస్ ప్రెసిడెంట్ గా వెంకటేశ్వరరెడ్డి,రామకోటిరెడ్డి, శివశంకర్ ట్రెజరర్ గా శివచంద్రారెడ్డి జాయింట్ సెక్రటరీలు రణదీరా,రఘు బాబు, బాల జ్యోతిర్మయి, నరసింహ రావు అలాగే పదిమంది ఈసీ మెంబర్లు గా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు డి హుస్సేన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీ జీవోస్ రాష్ట్ర సహాధ్యక్షులు వంగల దస్తగిరి రెడ్డి గారు నూతన కార్యవర్గాన్ని అభినందించారు అలాగే ఎన్నికైన నాయకులందరూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉద్యోగుల సంక్షేమం కొరకు పాటుపడాలని తెలియజేశారు.


# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కూన రవికుమార్

**- సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారిని ఇంటి వద్ద అందజేసిన కూన**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అండగా నిలిచారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు లోని తమ్మినేని రేవతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మంజూరైన రూ.81,000ల ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి.ఎం.ఆర్.ఎఫ్ ) చెక్కును లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే రవికుమార్ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు వంటి అనుకోని పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వస్తున్న ఈ సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్ లు ఎంతో ఊరట కలిగిస్తాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ కు లబ్ధిదారుల కుటుంబాలు , నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో సర్వ మంగళ అభిషేకాలు లక్ష పుష్పార్చన



**గుంతకల్లు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** నేడు ఆదివారం రైల్వే అయ్యప్ప స్వామి దేవాలయం లో ఉదయం సర్వ మంగళ అభిషేకాలు,లక్ష పుష్పార్చన తదుపరి 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగు ను కావున భక్తులందరూ అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని స్వామివారి అనుగ్రహం పొందాలని పురోహితులు కే.నాగభూషణ్ శర్మ తెలిపారు.

# అంగరంగ వైభవంగా గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భ గా ఆలూరు పట్టణం నందు గుమ్మనూరు ఈశ్వర్ స్వగ ృహం నందు గుంతకల్లు మైనార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్. పట్టణ కార్యదర్శి పజిల్లా రహమాన్. 2 వార్డ్ మైనార్టీ నాయకుడు పిఎస్.మస్తాన్, గుజిరి మమ్మద్ ఖాజా,వలీ భాష, మరియు శ్రేయోభిలా షులు గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజును అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భగ గుమ్మనూరు ఈశ్వర్ చేత కేకును కట్ చేయించి ఘనం గా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసినారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యం తో బాధపడుతున్న వారికి వరం లాంటిది

**డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**






**గాలివీడు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గం, గాలివీడు మండలం తలముడిపి గ్రామానికి చెందిన లింగసాని చెన్నారెడ్డి అనారోగ్య సమ స్యతో బాధపడుతూ మెరుగయన వైద్యం తమ సంత ఖర్చులతో చేయంచుకొని హాస్పిటల్ వారు ఇచ్చిన మెడికల్ బిల్స్ ను గౌరవ మంత్రివర్యులు కార్యాలయం నందు సహాయ నిధి కోసం ఇచ్చినారు. మంత్రివర్యుల సిఫారస్సు లేఖ ద్వారా వచ్చిన 1,44,000/- రూపాయల చెక్కు ను ఈరోజు తలముడిపి గ్రామ నాయకులు రెడ్డప్ప రెడ్డి గారి సమక్షంలో బాధితుడికి అందించడం జరిగింది.చెక్కు అందుకున్న చెన్నారెడ్డి గారు గౌరవ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారికి క ృతజ్ఞతలు తెలిపారు.

# ఆడపిల్ల తల్లితండ్రులు సుకన్యా సంవృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 13 :** ఆడపిల్ల తల్లితండ్రులకు సుకన్యా సంవృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల పోస్టల్ సూపరిండెంట్ అప్పలస్వామి సూచించా రు. శనివారం స్థానిక పోస్టాఫీసులో ఆరునెలల లావాదేవిలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై ప్రసంగించారు. సుకన్యా పథ కాన్ని తల్లితండ్రులకు దగ్గర చెయ్యాడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు. ఆళ్లగడ్డ సబ్డివిజన్ రిజియన్ లో మంచి ఫలితాలు సాధించేలన్న లక్ష్యంతో పని చేయ్యాలని కోరా రు. అనంతరం పోస్టాఫిస్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన రంజిత్ కుమార్ నాయక్, గురువయ్య, కరిముల్లా, రమణయ్య, బాలన్న తదితరులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్, మేనేజర్ శ్రీనివాసులు, పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లో అక్రమ మద్యం జోరు

### పల్లెల్లో జోరుగా మద్యం అమ్మకం.. పుట్ట గొడుగుల్లా బెల్ట్ షాపులు






**ఎమ్మిగనూరు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ఎమ్మిగనూరు నియోజక వర్గంలో నందవరం, గోనెగండ్ల మండలం ఎమ్మిగనూరు మండలం, టౌన్ లో రెస్టారెంట్లలో, పల్లెల్లో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలో వైన్స్ షాపు నుంచే నేరుగా ఆటోలలో, ద్విచక్ర వాహనాలలో గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులోకి అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల్లో బహిరంగంగానే మద్యం అమ్ముతున్నారు.ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మద్యానికి బానిసవుతున్న పేద కుటుంబాలు ఛిద్రమవుతున్నాయి. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ మందు బాబుల జేబులకు చిల్లు పెడుతూ దందాను. జోరుగా నడిపిస్తున్నారు. ఈ తతంగంపై ఎక్సైజ్ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే బెల్ట్ షాపుల్లో అమ్మకం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.చర్యలు తీసుకుంటాం.. ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ మోదిన్ భాష.బెల్ట్ దుకాణాల్లో మద్యం అమ్మకాల పై ఎక్సయిజ్ సీఐ వివరణ కోరగా పర్యవేక్షణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రామస్థాయి నుండి పార్టీ పటిష్టం కావాలి

### – మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** గ్రామస్థాయి నుండి పార్టీ సభ్యులు పటిష్టం కావాలని అప్పుడే పార్టీ అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని అల్లాడుపల్లె దేవళాలులో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టం చేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ సబ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు త్వరలో కమిటీ సభ్యులకు పార్టీ ఐడి కార్డు అందిస్తామన్నారు. పార్టీలో కోవర్ట్ లకు స్థానం లేదని పార్టీ కోసం కష్టపడే వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి,డిసెంబర్13, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఇటీవల మరణించిన బదిరెడ్డి రామచంద్రం చిత్రపటానికి గ్రామ టిడిపి నాయకులతో కలిసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు.తెలుగుదేశం పార్టీ స్థాపితం నుండి రామచంద్రం ఎంతో నిబద్ధతతో పార్టీ కోసం పనిచేశారని సొసైటీ అధ్యక్షులు నామా.వెంకట సుబ్బారావు (కొండబాబు) అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణి జల్లేపల్లి వెంకటలక్ష్మి , కారెపురెడ్డి రామలింగేశ్వరరావు, గర్రెదయాల్ చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు

# దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి.

### రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం డిమాండ్



**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పట్టణం పాత బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాలు అలాగే పాస్టర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ.... మన భారతదేశంలో ఎవరు చేయనటువంటి ఒక గొప్ప కార్యక్రమం తమిళనాడు సీఎం స్టాలిన్ దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడం అనేది చాలా సంతోషించవలసిన విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాల మహానాడు రామోజీవర్గం కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అసెంబ్లీ సమావేశాలలో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని దళిత సంఘాలు పాస్టర్లు ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు వెనుకబడి ఉన్నాయని, అభివృద్ధి లేదు ఎక్కడ చూసినా దళితవాడలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా అభివృద్ధి పనులు చేయకుండా ఉన్నారని ధ్వజమెత్తారు. ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలని ఆరోజు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రం మొత్తం కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నీ అబద్ధపు మాటలే చెప్పారని అధికారం ఇచ్చి కూడా రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి కూడా అబద్ధపు మాటలు, మాయ మాటలు చెప్పి దళితులను, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు నోటిలో నుంచి వచ్చే మాటలు అన్ని అబద్ధాలే తప్ప నిజాలు ఒక్కటి కూడా లేవని విమర్శించారు. చంద్రబాబు నాయుడుకి దళితులు కనపడలేదా అని ప్రశ్నిస్తూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కడప నగరంలో అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత ప్రాంతాలపై పోలీసుల దాడులు



**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ పార్టీలతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా! జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక! గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ అలాగే డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శనివారం పాత బస్ స్టాండ్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రాయల్ థియేటర్, రవి థియేటర్ వెనక ప్రాంతం, నారాయణ కాలేజ్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.

# పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొనసాగుతున్న ఉచిత భోజనాలు.

### 1815వ రోజున దేవళ్ళ రాజ్యలక్ష్మి వితరణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 13. :** పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత అయిదేళ్లు ఉచిత భోజనాలు కొనసాగు తున్నాయి. 1815వ రోజయిన శనివారం జిన్నూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దేవళ్ళ వెంకట రామారావు జ్ఞాపకార్థం అయన సతీమణి రాజ్యలక్ష్మి (బేబి) ఉచితంగా బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి ధనుంజయ, దేవళ్ళ కామేశ్వరరావు,పాలవలస తులసిరావు,ఎలకల శ్రీను, గుబ్బల శ్రీరామ్, మండల రాంప్రసాద్,కిలారి రామారావు మేడిశెట్టి కేశవ తదితరులు పాల్గొన్నారు.స్థానికులు రాజ్యలక్ష్మి ని అభినందించారు.

# మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు నిచ్చల్ నాగిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి దేవస్థానం నూతన చైర్మన్ సుబ్బరాజు యాదవ్





**రాయచోటి డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** పట్టణంలోనే మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు సంబేపల్లి మండలం నందు వెలిసిన శ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కునాసి సుబ్బరాజు యాదవ్ టిడిపి యువ నాయకులు డాక్టర్. మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు నిశ్చల్ నాగిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవా పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, బాలకొండ రెడ్డి, నందయాదవ్, కిరణ్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేస్ మందిర్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా.

### ముఖ్య అతిథులుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.
### జనసేన జిల్లా కార్యదర్శి గడ్డం మనుగు రవికుమార్.





**డిసెంబర్..13(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి మరియు నిర్మల శాస్త్రి ఆధ్వర్యంలో గ్రేస్ మందిర్ యూత్ వారు స్థానిక రైస్ మిల్ స్థలంలో గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం మాత్రమే కాకుండా దేవుని మీద ఆయనకు ఉన్న నమ్మకం, విశ్వాసంను గూర్చి ప్రజలతో పంచుకున్నారు.దేవుని రక్షణ విశిష్టతను గూర్చి జ్ఞాపకం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమాణుగు రవికుమార్ పాల్గొని ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ఇది ప్రజ స్వామ్య దేశామని, మనమంతా సోదర భావం కలిగి ఉండాలని, ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రేస్ యూత్ ను అయన అభినందించారు. ముఖ్య ప్రసంగికురాలు బ్లెస్సి వేస్లీ క్రీస్తు పుట్టుకను గూర్చి లోక రక్షకుడు యేసయ్యే అని, క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం అని ఆమె వాక్యాన్ని బోధించారు. ఈ గ్రాండ్ క్రిస్మస్ లో చిన్నారులు క్రీస్తు జన్మదినాన్ని అన్యాజనులకు తెలియపరిచేలా నృత్యలను సంతోషంతో ప్రదర్శించారు.యూత్ వారు, స్త్రీల సమాజం వారు క్రిస్మస్ గీతాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్రి జగదాంబ, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ జువ్వాల బాపూజీ వీరబాత్తుల ధనుంజయ్ రావు, ఆసిన్ గ్రేస్ షారోన్ గ్రేస్ డేవిడ్ టోనీ లక్ష్మణ్ శివ మహేష్ దుర్గారావు రాజా అశోక్ రఘు గంగాధర్ సత్తిపండు జాన్సన్ జ్యోతి శాంతి యూ, పి, ఎఫ్, సేవకులు మరియు యు, పి, ఏ, సేవకులు, తెలంగాణ సేవకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు.

### సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో వేగంగా సాగుతున్న డ్రైనేజీ పనులు.

### గ్రామ అభివ ృద్ధి వైపు దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** : శెట్టూరు గ్రామంలో శెట్టూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కూటమి ప్రభుత్వంలోనే అభివ ృద్ధి సంక్షేమం అంటూ గ్రామ పంచాయతీల దశ దిశ మార్చే విజన్ యూనిట్ 2047 కూటమి ప్రభుత్వ సారధ్యంలో గ్రామపంచాయతీలో ( విజన్ యూనిట్ 2047) అంటూ దూసుకుపోతుంది.అభివ ృద్ధిలో భాగంగా శెట్టూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని పలు కాలనీలో డ్రైన్లు,విద్యుత్ వీధి దీపాల ఏర్పాటు,రోడ్డుపైన మురికి నీరు రాకుండా ఉండే విధంగా అవసరమైన చోట్ల డ్రైన్లు ఏర్పాటు చేస్తున్న శెట్టూరు గ్రామ సర్పంచ్ కుమార్,దీంతో శెట్టూరు కాలనీలో గత దశాబ్దాల కాలం నుంచి ఎన్నో ఏళ్ల నుంచి ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా డ్రైన్లు,పారిశుద్ధ్య పరిశుభ్రత వంటి అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అని సర్పంచ్ కుమార్ తెలుపుతూ అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివ ృద్ధి శాఖ మంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారి సారత్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచన మేరకు మన ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీరాజ్ ప్రక్షాళన వేగం పెంచుకుంది.దీంతో గ్రామీణ ముఖచిత్రం సమూలంగా మారుతూ%శీ%డడంతో పాటు సేవలో వేగం,అభివ ృద్ధి సంక్షేమ అంటూ కూటమి ప్రభుత్వం అడుగులు. జరిగిందని.వారి సూచనల మేరకు శెట్టూరు గ్రామ పంచాయతీ నీ ఉన్నత స్థాయిలో అభివ ృద్ధి చెందేల క ృషి చేస్తానని,ప్రభుత్వాలు మారినా పంచాయతీలు లోని మార్పు లేని ఇన్ని ఏళ్ళల్లో కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే సురేంద్ర బాబు తోనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ కుమార్ తెలియజేశారు.

# భూమిపై కాదు.. ఇప్పుడు సముద్రంలోంచి ముంచుకోస్తున్న అంటువ్యాధి..! శాస్త్రవేత్తలు షాక్..!!

**డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : సముద్రపు అర్చిన్‌ల జనాభా కానరీ దీవులు, మదీరాలో 99% పైగా అకస్మాత్తుగా క్షీణించింది. ఇది సముద్రపు లోతుల్లో పొంచి ఉన్న నిశ్శబ్ద విపత్తుగా శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. అర్చిన్‌లు ఆల్గేను నియంత్రించి, పగడపు దిబ్బల ఆరోగ్యానికి, సముద్ర పర్యావరణ సమతుల్యతకు కీలకమైనవి. ఈ సామూహిక మరణం సముద్ర జీవులన్నింటికీ ముప్పుగా పరిణమించి, భవిష్యత్ సముద్ర ప్రపంచాన్ని మార్చగలదు. సముద్రపు లోతుల్లో ఒక నిశ్శబ్ద విపత్తు పొంచి ఉంది. దాని సంకేతాలు ఇప్పుడు శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకప్పుడు సమ ృద్ధిగా ఉన్న సముద్రపు అర్చిన్లు అకస్మాత్తుగా కనుమరుగవుతున్నాయి. కానరీ దీవులు, మదీరా వంటి ప్రాంతాలలో వాటి జనాభా విలుప్త అంచున ఉంది. శాస్త్రవేత్తలు దీనిని సముద్ర పర్యావరణ వ్యవస్థలను పూర్తిగా మార్చగల పొంచివున్న అంటువ్యాధిగా పిలుస్తున్నారు.

### సముద్రపు అర్చిన్‌కి ఏమైంది?

శాస్త్రవేత్తల ప్రకారం సముద్రపు అర్చిన్ జాతులైన డయాడెమా ఆఫ్రికానమ్ జనాభా 2022, 2023 మధ్య తగ్గిపోయింది. అనేక రీఫ్ ప్రాంతాలలో వాటి సంఖ్య 99 శాతానికి పైగా తగ్గింది. టెనెరిఫ్ వంటి ప్రాంతాలలో సముద్రపు అర్చిన్‌లు దాదాపు పూర్తిగా కనుమరుగయ్యాయి. 2023 నుండి 2025 వరకు నిర్వహించిన సర్వేలలో కూడా ఎటువంటి మెరుగుదల కనిపించలేదు.

### కొత్త సముద్రపు అర్చిన్‌లు ఎందుకు కనిపించడం లేదు?

శాస్త్రవేత్తలు 2023, 2024 లలో లార్వా ఉచ్చులను ఏర్పాటు చేశారు. కానీ, వారికి దాదాపు కొత్త సముద్రపు అర్చిన్ జాడ కూడా కనిపించలేదని తెలిసింది. దీని అర్థం పాత సముద్రపు అర్చిన్‌లు చనిపోవడమే కాకుండా, కొత్త తరాలు పునరుత్పత్తి చేయలేకపోతున్నాయి.

### ఈ అధ్యయనాన్ని ఎవరు నిర్వహించారు?

స్పెయిన్‌లోని టెనెరిఫ్‌లోని లా లగున విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్త ఇవాన్ కానో ఈ అధ్యయనానికి నాయకత్వం వహించారు. 2022, 2025 మధ్య కానరీ దీవులలోని 76 రీఫ్ సైట్‌లను పరిశోధకులు సర్వే చేశారు. ఈ పరిశోధన ప్రతిష్టాత్మక జర్నల్ మెరైన్ సైన్స్‌లో ప్రచురించబడింది.

### ఎన్ని ప్రాంతాలు ప్రభావితమయ్యాయి?

ఈ మహమ్మారి కానరీ దీవులలోని అనేక ప్రాంతాలను ప్రభావితం చేసింది. టెనెరిఫ్, లా పాల్మా నగరాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. 2023లో మదీరాలో నిర్వహించిన సర్వేలో సముద్రపు అర్చిన్ల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల కూడా వెల్లడైంది. ఈ సమస్య ఇతర అట్లాంటిక్ రీఫ్ ప్రాం తాలకు వ్యాపించవచ్చని శాస్త్రవేత్తలు భయప డుతున్నారు.




### సముద్రపు అర్చిన్లు ఎందుకు చనిపోతున్నాయి?

ఈ మరణాలకు ఖచ్చితమైన కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే, శాస్త్రవేత్తలు ఈ సామూహిక మరణానికి ఒక వ్యాధికారక లేదా పరాన్నజీవి కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. ఇవాన్ కానో ప్రకారం, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు సముద్రపు అర్చిన్‌లకు ప్రాణాంతకమైన సూక్ష్మ పరాన్నజీవితో ముడిపడి ఉన్నాయి.

### ఇంకా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సముద్ర జీవశాస్త్రవేత్తలు మిగిలిన సముద్రపు అర్చిన్‌లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భవిష్యత్తులో వాటి జనాభా కోలుకుంటుందో లేదో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సకాలంలో చర్య తీసుకోకపోతే, మొత్తం దిబ్బ వ్యవస్థ దీర్ఘకాలిక నష్టాన్ని చవిచూడవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. సముద్రపు అర్చిన్‌ల ఈ అంతుచిక్కని మరణం కేవలం ఒకే జాతిని కోల్పోవడం మాత్రమే కాదు, అన్ని సముద్ర జీవుల సమతుల్యతకు ముప్పు. ఈ దాచిన అంటువ్యాధి భవిష్యత్తులో సముద్ర ప్రపంచాన్ని పూర్తిగా మార్చగలదు.

### సముద్రపు అర్చిన్ అంటే ఏమిటి?

సముద్రపు అర్చిన్ అనేది సముద్రపు అడుగుభాగంలో నివసించే ఒక సముద్ర జీవి. దీనిని కొన్నిసార్లు "మారి కాంటేదార్ జీవ" (ముల్లుగల జీవి) అని పిలుస్తారు. దీని శరీరం గుండ్రంగా లేదా అండాకారంగా ఉంటుంది. దాని శరీరం అంతటా పదునైన ముళ్ళు ఉంటాయి. ఇది సాధారణంగా రాళ్ళు, దిబ్బల దగ్గర కనిపిస్తుంది. సముద్రపు అర్చిన్లు నాచు, ఆల్గేను తింటాయి.

### సముద్రపు అర్చిన్లు ఎందుకు ముఖ్యమైనవి?

ఇది దిబ్బలపై ఆల్గే అధికంగా పెరగకుండా నిరోధిస్తుంది. సముద్ర పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. సముద్రపు అర్చిన్‌లు తగ్గితే, ఆల్గే వేగంగా వ్యాప్తి చెందుతుంది. పగడపు దిబ్బలను బలహీనపరుస్తుంది. అన్ని సముద్ర జీవులను ప్రభావితం చేస్తుంది.

# వైసిపి కార్యకర్తలు కడపలో జరిగే ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయండి

### – వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు, డిసెంబరు13 ( ప్రజా జ్యోతి )** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల తో మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ప్రజలతో సంతకాలు చేయించిన లేఖల వాహనాన్ని శాంతియుతంగా ర్యాలీ ద్వారా రాష్ట్ర పార్టీ కార్యాలయానికి తాడేపల్లెకు పంపాలని నిర?యించడమైందని దువ్వూరు మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందులో భాగంగా సోమవారం దువ్వూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ నాయకులు కలిసి ర్యాలీగా వెళ్లి లేఖలతో కూడిన వాహనాలను కడపలోని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బైపాస్ రోడ్డు వరకు ర్యాలీగా తీసుకెళ్లాలని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హెల్మెట్ బరువు కాదు- ప్రాణ రక్షణ కవచం




### జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌ను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, కూడళ్లలో వాహన తనిఖీలు చేపట్టి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ అవసరం, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ తలకు తీవ్రమైన గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడుతుందని పోలీసులు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వాహనదారులను పోలీసులు అభినందించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులేనని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇటీవల చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదంలో తలకు గాయాల కారణంగా ఇద్దరు వ్యక్తులు మ ృతి చెందిన ఘటనను ఉదాహరణగా ప్రస్తావించారు. హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు దక్కే అవకాశం ఉండేదన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతి వాహనదారుడు తమ కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తోందని, ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అంగరంగ వైభవంగా..శ్రీనివాస కళ్యాణం

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అన్నమాచార్య సంకీర్తనలు



**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : తిరుమల గిరి వాసుడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం శనివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గోవింద భక్త బ ృందం ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక పై తిరుమల అర్చక బ ృందం వారి వేదమంత్రోచ్చారణల నడుమ, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పద్మావతి, మహాలక్ష్మి సమేత శ్రీనివాసుని కల్యాణం తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య సంకీర్తనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ టిటిడి బోర్డు మెంబరు మారుతీ ప్రసాద్ తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం.ఆర్ ఎస్ యు పోరాడుతుంది

### బిసి సంక్షేమ వసతి గ ృహా అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ రెడ్డి




**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : కడప స్థానిక భగత్ సింగ్ నగర్ లో రేవల్యూ షనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర వర్క్ షాప్ ఆ సంఘం జాతీయ కమిటీ సభ్యులు నవీన్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిధి బీసీ వసతి గ ృహ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ. ఎస్టీ. బీసీ మైనార్టీ .విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎస్యు పోరాటం చేస్తూ ఉందని తెలిపారు. ఒక నిబంధన తో కూడిన పోరాటాలు నడపడంలో ఆర్ ఎస్ యు నాయకత్వం ముందుంటుందని తెలిపారు. వసతి గ ృహ సమస్యలను మేము అధికారులు ద ృష్టికి తీసుకొని పోయే సాహసం చేయలేకపోయినా అ సాహసాన్ని విద్యార్థి సంఘాలు చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తారని తెలిపారు. వసతి గ ృహ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కలిసి చేస్తామని తెలిపారు. ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు రావాల్సిన 7వేల 400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని అందుకు వివిధ విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటంలో ముందు భాగంలో ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు. ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురాంరెడ్డి. వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## గల్లీ నుంచి ఎదిగి ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న కే ఎల్ స్వామి దాస్ మాదిగ

### 30 సంవత్సరాలు పైబడి మాదిగల పట్ల అణగారిన కులాల సమస్యల పరిష్కారం కొరకు, నిరంతరం శ్రమిస్తున్న కేఎల్ స్వామిదాస్ మాదిగ





**గుంతకల్లు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం కసాపురం గ్రామానికి చెందిన మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కే ఎల్ స్వామి దాస్ మాదిగ గత 30 సంవత్సరాలు గా మాదిగల పట్ల అణగారిన కులాల సమస్యల పరిష్కారం కొరకు, నిరంతరం శ్రమిస్తు ప్రజాసేవ చేస్తున్న మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ సేవలను భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్ గుర్తించి స్వామి దాస్ మాదిగ ను దేశ రాజధాని ఢిల్లీకి ఆహ్వానించి 12/12/2025న శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ వేదిక గా నిర్వహించిన కార్యక్రమం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ను భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్ స్వామి స్వామి దాస్ మాదిగకు అందజేశారు. ఈ సందరరేగా స్వామిదాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దేశనలమూ లల నుండి ఢిల్లీకి విచ్చేసిన వివిధ రాష్ట్రాల జాతీయ నాయకులు, సంఘ సేవకులు, అభ్యుదయవాదులు వేలాది మంది మధ్యన,స్వర్గీయ, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ తో నడిచిన వ్యక్తి,సామాజిక సేవలు అందించిన వ్యక్తి అనేక సామాజిక ఉద్యమాలలో అణగారిన కులాల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు, ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ సుమనాక్షర్ చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డును అందుకోవడం నా అద ృష్టంగా భావిస్తున్నానని, ఆయనకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కేఎల్ స్వామి దాస్ మాదిగ తెలిపారు.

## వైసీపీ పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీగా ఎంపికైన గుర్రం లింగప్ప.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండలం తెనగల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,అదే విధంగా 2006 నుండి 2011 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ హాయంలో సర్పంచ్ కొనసాగించిన లింగప్ప,2015-17 లో వైఎస్సార్సీపీ పార్టీలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ మరలా 2023 మే 3 నుండి 2024 జూన్ లో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవి పొందిన లింగప్పకు నేడు వైసీపీ పార్టీ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ లింగప్ప సేవలు గుర్తించి ఇతనికి స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీ గా నియమించడం జరిగింది. ఈ సందరరేగా స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీ గుర్రం. లింగప్ప మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కమిటీలో మాకు స్థానం కల్పించినందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి,అనంతపురం వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి,అదే విధంగా కళ్యాణదుర్గం సమన్వయ కర్త మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య కు మరియు మాకు సహకరించిన నియోజకవర్గం మరియు మండల నాయకులకు,పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా మాపై నమ్మకం ఉంచి పార్టీలో ఇంత పెద్ద భాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి,నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని ఈ సందరరేగా స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీ గుర్రం.లింగప్ప వివరించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ర్యాలీ



**పశ్చిమ గోదావరి జిల్లా డిసెంబర్ 13(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఈ నెల 15వ తేదీన భీమవరం నియోజకవర్గం పెద్దమీరం గ్రామంలో నిర్వహించనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సేకరించిన సంతకాలను తాడేపల్లి లోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయానికి పంపించనున్నారు.ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై జిల్లా పార్టీ నాయకులతో పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు , నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీక ృష?ం రాజు చర్చలు నిర్వహించారు.ఈ సమావేశంలో ఉండి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ %ూ.ఎ.ూ% నరసింహ రాజు , భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు , రాష్ట్ర-జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రంగాన్ని బలహీనపరిచే నిర?యాలను ఉపసంహరించుకోవాలని ఈ ఉద్యమం ద్వారా డిమాండ్ చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

# ప్రజా ఆరోగ్యంపై చిత్తశుద్ధి లేని నాయకుడు చంద్రబాబు

- మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేయడం అన్యాయం
- వైద్య విద్యార్థుల కళను కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోంది
- కూటమి సర్కార్ పై తిరుగుబాటుకు నాంది పలికిన వైకాపా
- ప్రజా ఉద్యమంగా మారిన కోటి సంతకాల సేకరణ
- ఈ నెల 15 న శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
- అన్ని నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు పాల్గొనాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- వైకాపా రాష్ట్ర ( పార్లమెంట్ ) అధ్యక్షులు దుంపల రామారావు



**శ్రీకాకుళం,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రజా ఆరోగ్యం పై చిత్తశుద్ధి లేదని వైసీపీ రాష్ట్ర ( పార్లమెంట్ ) అధ్యక్షులు , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు పత్రికా ప్రకటనలో తెలిపారు.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న అరాచక ,అనాలోచిత నిర?యాలను ప్రశ్నించేందుకు వైసీపీ పార్టీ తిరుగుబాటుకు నాంది పలికిందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేస్తున్న నిర?యానికి వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ విజయవంతం అయిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే ద ృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. కూటమి అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో చేసిన అభివ ృద్ధి , ప్రజలకు అందిస్తున్నా సంక్షేమం ఏమీ లేదన్నారు. దీంతో విసిగి చెం దిన ప్రజలు ప్రజా సేకరణ కార్యక్రమంలో సంతకాలు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి మెడికల్ కళాశాల ప్రవేటీకరణ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. వైద్య విద్యను అభ్యసించి ,ప్రజలకు వైద్య సేవలను అందించాలన్న విద్యార్థుల కళను కూటమి ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. వైద్య విద్యనే కాకుండా దీనికి అనుబంధ విభాగాలుగా ఉన్న డెంటల్ , ఫిజియోథెరపీ , లాబ్ టెక్నీషియన్ వంటి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు కూడా అన్యాయం జరుగుతుందన్నారు. వైద్య కళాశాలలు ద్వారా విద్యను అభ్యసించి వైద్యులుగా రూపాంతరం చెందడం వల్ల అనేక వ్యాధులకు చికిత్స అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. పేద ప్రజలకు వైద్య విద్యని , వైద్యాన్ని అందించాలనే ద ృఢ సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ,వైకాపా అధినేత 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో 7 మెడికల్ కళాశాలలుపూర్తవగా మిగతావి ప్రారంభ దశలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం స్వార్ధ పూరితంగా మెడికల్ కళాశాలను నిలిపివేసి ందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు.ఆయన చేపట్టిన చలో మెడికల్ కళాశాల ఉద్యమం , కోటి సంతకాల సేకరణ ఉద్యమం విజయవంతం అయ్యాయన్నారు. కోటి సంతకాల సేకరణ తుది దశకు చేరుకోవడం తో కోటి సంతకాల ప్రతులను జిల్లా కార్యాలయాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించేందుకు ఈ నెల 15 న శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో తలపెట్టిన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎంపీపీ లు , సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు , కార్యకర్తలు పాల్గొని మెడికల్ కళాశాల ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టే ఈ కార్యక్రమం గర్జన కూటమి ప్రభుత్వానికి వినపడాలని రామారావు పిలుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ 40వ జన్మదిన వేడుకలు

**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఉమ్మడి కడప జిల్లా కడప పట్టణం శ్రీ విజయ సేవ సమితి శనివారం నాడు పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అక్కడ వున్నా నిరాశ్రయులకి అందరికి కేక్ కట్ చేసి అందరికి పండ్లు పంచి పెట్టినారు శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దకొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 45సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు. ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు ఇలా ఎంతో మందికి చేసిన కార్యక్రమాలు గురించి చెప్పుకుంటున్నారు చెప్పుకోవడం కూడా చరిత్ర మిమల్ని ఎవరితో పోల్చలేం ఒక్క పోలికతో సరి పెట్టలేను చెద పురుగులతో నిండిన ఈ స్వార్థపు సమాజం లో నిస్వార్థంగా ఉన్నా నువ్వు నిలువెత్తు నిదర్శనం మాకు తొడబుట్టిన వాళ్లనే కనీసం పలకరించని ఈ మనుషుల మధ్యలో ఆప్యాయతతో ప్రేమగా మెదిలే మీరంటే ఇష్టం ఉండని వారు ఉంటారా అని నేనను కోవటం లేదు మీ సమాజంలో జరుగుతున్న ఎన్నో మంచి చెడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పి ఎంతో మందికి అనేక విధాలుగా సహాయ పడుతున్నారు పసుపులేటి పవన్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకో వాలని ఆ భగవంతుణ్ని మనసూర్తిగా కోరుకుంటున్నాము మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య గారి లాగానే పవన్ కుమార్ కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పసుపులేటి శ్రీనివాసులు సంకల్ప వేదిక జిల్లా మహిళా సారాధిక విభాగం ప్రెసిడెంట్ వీరనాల గ ృహలక్ష్మి రాయల్ పి వి ప్రసాద్ జిటి కుమార్పసుపులేటి శ్రీనివాసులు పసుపులేటి వినోద్ ముక్కర ఓబయ్య రియాజ్ శ్రీనివాసులు పాల్గొన్నారు



## జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పెద్దముడియం, కొండాపురం పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్
అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక



**డిసెంబర్ 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని జమ్మలమడుగు సబ్ డివిజన్ పెద్దముడియం పి.ఎస్ పరిధిలోని జంగాలపల్లి, కొండాపురం పి.ఎస్ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. కార్డన్ అండ్ సర్చ్ తనిఖీల్లో జమ్మలమడుగు రూరల్ సి.ఐ భాస్కర్ రెడ్డి, కొండాపురం సి.ఐ పి.రాజా, పెద్దముడియం ఎస్.ఐ కె.సుబ్బారావు, మైలవరం ఎస్.ఐ శ్యాం సుందర్, తాళ్ల ప్రొద్దుటూరు ఎస్.ఐ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమదాలవలస ప్రెస్ క్లబ్‌లో నెలవారీ సంక్షేమ సమావేశం

## – జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా కీలక నిరయాలు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**ఆమదాలవలస పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో నెలవారీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివ ృద్ధి, సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్త ృతంగా చర్చించారు. జర్నలిస్టుల ఐక్యత, గౌరవం, హక్కుల పరిరక్షణే ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా నిలిచింది .ఈ సందరరేగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సనపల శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు జగ్గునాయుడు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌లోని ప్రతి జర్నలిస్టు తన కుటుంబ సభ్యుడితో సమానమని అన్నారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే సమస్యలు, ఒత్తిడులు, అన్యాయాలపై తాను నిరంతరం అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఎవరికైనా ఏ విధమైన సమస్యలు ఉన్నా నేరుగా తన ద ృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ త్వరలోనే ఐడీ కార్డులు, బైక్ స్టిక్కర్లు అందించే అంశంపై సమావేశంలో చర్చించారు. జర్నలిస్టులకు గుర్తింపు, భద్రత, వ ృత్తిప రమైన గౌరవం కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే ఆమ దాలవలసలో నూతన ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం తన ము ఖ్య లక్ష్యమని అధ్యక్షుడు వెల్ల డించారు. జర్నలిస్టుల ప్రతి భకు, వారి కళకు తగిన గౌం ✓వం లభించేలా, సౌకర్యవం తమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి జర్నలిస్టులకు అంకి తం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం జర్నలిస్టుల కల అని, ఆ కలను సాకారం చేయాలంటే అం దరూ ఐక్యతతో ముందుకు సాగాలని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా, సమిష్టి పోరాటంతోనే లక్ష్యాన్ని సాధించగలమని సమావేశంలో ఏకగ్రీవంగా నిర?యించారు .ఈ సమావేశానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై జరిగిన ఈ సమావేశం ప్రెస్ క్లబ్‌కు కొత్త దిశానిర్దేశం చేస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొన్న వేలేరుపాడు ఎస్ ఐ పి.నవీన్ కుమార్





**వేలేరుపాడు: 13 డిసెంబర్‌వేలేరుపాడు: ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** వేలేరుపాడు మండలంలో ఉన్న రుద్రంకోట గ్రామంలో శనివారం ఎస్ ఐ పి. నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం లో భాగంగా పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా ఎస్ ఐ పి. నవీన్ కుమార్ గ్రామస్థులతో గ్రామ వివరాలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.అదేవిధంగా గ్రామస్తులకు పేకాట, కోడిపందేలు,జూదం వంటివి నిర్వహించడం నేరమని,మత్తు పదార్థాలకు నేటి యువత దూరంగా ఉండాలని సూచించారు,యువత మంచి మార్గంలో వెళ్ళి ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు.పేదలకు ఉన్న ఏకైక ఆస్తి చదువే అని తెలిపారు.గ్రామంలో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు ఎవ రైనా చేపట్టితే తమ ద ృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు.అనంతరం గ్రామంలో చదువుకుంటున్న చిన్న పిల్లలతో చదువు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది రాంప్రసాద్,మురళి,సురేష్,దుర్గ ప్రసాద్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల శేషారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి :** మాజీ ఏపీఐఐసీ చైర్మన్ తోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి బావమరిది లక్కి రెడ్డిపల్లికి చెందిన టిడిపి నాయకులు గొర్ల శేషారెడ్డి (65)అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్రెడ్డి నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , కొందురు వెంకటరామరాజు, కావలి అంజనేయులు, చింతకుంట పల్లి బాబు,యనమల విశ్వనాథ, వెంకటరమణ, సునీల్ ,టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## న్యూ సి అండ్ ఐ జి మిషన్ నూతన చర్చి ప్రారంభం.





**కంబదూర్ రిపోర్టర్ ఖాన్ డిసెంబర్:14( ప్రజా జ్యోతి):** కంబదూరు మండల కేంద్రం లోని ఎన్టీ ఆర్ సర్కిల్ సమీపం లో న్యూ సి అండ్ ఐజీ మిషన్ చర్చ్ ను శనివారం ప్రారంభించారు. అదేవిధంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు,దైవ జనులు రెవరెండ్ చల్లగాలి ప్రభాకర్ రావు హాజరై బైబిల్ సందేశాన్ని వినిపించారు.అనంతరం వితంతువు, ఒంటరి స్త్రీ లకు దుస్తులు పంపిణీ చేశారు.విచ్చేసిన క్రైస్తవ సోదరులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాస్టర్ జోయెల్, చర్చ్ సెక్రటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ పాల్ , ట్రెజరర్ నతా నియేల్ ,జాయింట్ ట్రెజరర్ ప్రేమ్ కుమార్, డికెన్ సభ్యులు సోమశేఖర్, రేషం కృపానందం, యోనా తదితరులు పాల్గొన్నారు...

## పార్టీలకు అతీతంగా ఐక్యం అవుతున్న కళింగ సామాజిక వర్గం

**– ముమ్మరంగా మహా కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఏర్పాట్లు**

**– తెలంగాణ రాష్ట్ర కళింగ ప్రతి నిధులను ,అధికారులను ఆహ్వానించిన కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ**







**హైదరాబాద్ , (ప్రజాజ్యోతి న్యూస్):**పార్టీలకు అతీతంగా కళింగ సామాజిక వర్గ ప్రజలు ఐక్యం అవుతున్నారు. ఈ నెల 28 వ తేదీన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ట్రిబుల్ ఐటీక వెళ్ళే దారిలో ఉన్న కీ. శే చౌదరి సత్యనారాయణ తోట వద్ద మహా కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన కళింగ కుటుంబ సభ్యులు , వివిధ పార్టీలకు చెందిన కళింగ ప్రతినిధులు హాజరు కాబోతున్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉంటున్న కళింగ సామాజిక వర్గ పెద్దలను , అధికారులను ఆహ్వానించేందుకు కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ హైదరాబాద్ చేరుకున్నారు. ఎడిషనల్ డీజీపీ , ఫార్మర్ డీజీపీ,ప్రిన్సిపాల్ సెక్రటరీలు , డిప్యూటీ కలెక్టర్లు ,ఫాక్టరీ ఆఫ్ కమీషనర్లు, ఐ.ఆర్.ఎస్ లు,టి.ఎస్ అప్పారావు , హెచ్ అరుణ్ కుమార్ వివిధ హోదాల్లో ఉన్న అధికారులకు ,ప్రతినిధులకు ఆత్మీయ కలయిక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఐక్యతే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కళింగ కుటుంబీకులు అందరూ కుటుంబ సమేతంగా హాజరు కావలని కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ ఈ సందరరేగా పిలుపునిచ్చారు.

## రాజంపేటలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు

**గజిబిజిగా వేలాడుతున్న తీగలు –ఎప్పుడైనా ప్రమాదమే!**





**రాయచోటి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి :** రాజంపేట పట్టణంలో విద్యుత్ స్తంభాలపై గజిబిజిగా వేలాడుతున్న తీగలు ప్రజల భద్రతకు తీవ్ర ప్రమాదంగా మారాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకే స్తంభంపై విద్యుత్, కేబుల్, ఇంటర్నెట్ వైర్లు అస్తవ్యస్తంగా ఉండటంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే పరిస్థితి కనిపిస్తోంది.రాత్రివేళల్లో వీధి దీపాల వెలుతురులోనే ఈ తీగల గందరగోళం స్పష్టంగా కనిపిస్తుండగా, వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్లు, విద్యుత్ ప్రమాదాలపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, వ ృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ఈ మార్గాల్లో వెళ్లేటప్పుడు ప్రాణాల్ని చేతుల్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.సంబంధిత శాఖల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎటువంటి శాశ్వత చర్యలు తీసుకోకపోవడం దురద ృష్టకరమని అంటున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు స్పందించి అనవసర తీగలను తొలగించడంస్తంభాలపై కేబుల్ వ్యవస్థను సక్రమీకరించడం ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విజిబుల్ పోలీసింగ్ & రోడ్డు భద్రతపై స్పెషల్ ఫోకస్!





**రాయచోటి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి :** కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారి మార్గదర్శకత్వంలో, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.మైనర్ డ్రైవింగ్ చట్టవిరుద్ధం! 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు.సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ %ౖ% సీట్ బెల్ట్! ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ కఠిన చర్యలుమద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గుడిబండ కేంద్రంలో పంచాయతీ సమస్యలపై ఎంపీటీసీలతో సమీక్ష



**గుడిబండ, (ప్రజాజ్యోతి) డిసెంబర్ 13 :** గుడిబండ: మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంపీటీసీలు పాల్గొని పంచాయతీల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, రేషన్ పంపిణీ, పింఛన్లు వంటి అంశాలను వారు ప్రస్తావించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర?యించారు.

## ఎమ్మెల్సీ నాగబాబును కలిసిన పిన్నింటి భానోజీ నాయుడు





**లావేరు, ప్రజా జ్యోతి న్యూస్:**ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలానికి విచ్చేసిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు ను విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సమక్షంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయనతో పాటు జనసేన పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జి విశ్వక్షేన్ ఉన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు



## అర్బన్ సి.ఐ లింగప్ప

**బద్వేల్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బద్వేలు అర్బన్ పరిధిలోని చెడు నడత గలవారికి బద్వేలు అర్బన్ సి.ఐ లింగప్ప శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బద్వేలు అర్బన్ సి.ఐ లింగప్ప హెచ్చరించారు.


# డ్రైనేజీ మీద కల్వర్టుల నిర్మాణ పనులను పరిశీలించిన: వేములకొండ వెంకటేశ్వరరావు..!!



**జి.కొండూరు:( డిసెంబర్ 13, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన జి.కొండూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు శనివారం పినపాక గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ, చెరువు నందు నూతనంగా డ్రైనేజీలు నిర్మించగా వాటి మీద నుంచి ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండేటందుకు నూతనంగా నిర్మించిన డ్రైనేజీల మీద కల్వర్టుల నిర్మాణ పనులను ప్రారంభించి,మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు,సింహాద్రి సాంబశివరావు, ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# సోమశిల జలాశయంలో 74.440 టి.ఎం.సి ల నీరు నిల్వ.

## -ఇన్ ఫ్లో :7171క్యూసెక్కులు
## -ఔట్ ఫ్లో 4950 క్యూసెక్కులు



**అనంతసాగరం డిసెంబర్ 13,ప్రజా జ్యోతి న్యూస్** :సోమశిల జలాశయానికి ఎగువ ప్రా ంతాల నుంచి శనివారం 7 వేల171క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.జలాశయం పూర్తి సామర్థ్యం 77.988 టి.ఎం.సి లు కాగా ప్రస్తుతం జలాశయంలో 74.440 టి.ఎం.సి ల నీరు నిల్వ ఉంది.జలాశయం నుంచి ఉత్తర కాలువకు 100 క్యూసెక్కుల నీరు,దక్షిణ కాలువకు 2200 క్యూసెక్కుల నీరు, పవర టన్నెల్ కు 2600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు..

# మేయర్ పదవికి రాజీనామా చేసిన పొట్లూరి స్రవంతి



**డిసెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :**నెల్లూరు నగర కార్పొరేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి రాజీనామాకు సంబంధించిన ప్రకటన చేసిన మేయర్ స్రవంతిఅధికారికంగా రేపు జిల్లా కలెక్టర్ ని కలిసి రాజీనామా పత్రాన్ని అందిస్తానన్న మేయర్మేయర్ గా రాజీనామా చేసినా ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడితనను మేయర్ ని చేసిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటానని స్పష్టం గిరిజన బిడ్డనైన నన్ను ఉన్నత పదవిలో కూర్చోబెట్టారు జగన్ గారుఅయితే తనను కుట్రతో మేయర్ పీఠం నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి తానే పదవి నుండి తప్పుకుంటాను అన్న స్రవంతి

# ఎమ్మెల్యే వసంత కృషితో...బాధితురాలికి లక్షా యాభై రూపాయల ఎల్.ఓ.సి అందజేత...!!

## వేములకొండ వెంకటేశ్వరరావు, లంకా నాగేశ్వరరావు..!!!






**జి.కొండూరు:( డిసెంబర్ 13, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వ రరావు,కార్యదర్శి లంకా నాగేశ్వరావు శనివారం వెంకటాపురం గ్రామానికి చెందిన షేక్ హూస్సేన్ బీ కి,మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట క ృష?ప్రసాదు క ృషితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అనారోగ్య బాధితురాలికి రూ.1.50 లక్షల ఆర్థికసాయన్ని అందచేశారు. వివరాలు ప్రకారం....జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన షేక్ హూస్సేన్ బీ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె విజయవాడలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించారు. వారిది పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రిలోని వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం నుంచి సాయం చేయాలని గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కేసరి వెంకటేశ్వరరెడ్డికి పరిస్థితి వివరించారు.ఈ విషయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంకా నాగేశ్వరరావు ద ృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదుకు ఈ విషయాన్ని తెలియజేశారు.దీనిపై యుద్ధప్రాతిపదికన స్పందించిన ఎమ్మెల్యే వసంత వెంకట క ృష?ప్రసాదు బాధితురాలి వైద్యచికిత్సకు అయ్యే ఖర్చుకు సంబంధించి రూ.1.50 లక్షల రుపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) ను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేశారు.ఈ ఎల్.ఓ.సిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు (నాని) వారి కుటుంబ సభ్యులకు అందజేశ ారు.ఈ సందర్భంగా నే వారు మాట్లాడతూ...ఆపదలో ఉన్న బాధితురాలికి ఒక్కరోజు వ్యవధిలోనే ఎల్.ఓ.సి మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే వసంత క ృష? ప్రసాదు కి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి న్యూస్, సాలూరు సాలూరు బాలాజీ కట్ పీస్ వద్ద ట్రాన్స్ఫార్మర్ గోవింద గోవిందా..!

### షోరూమ్ ముందు నో పార్కింగ్ డోంట్ కేర్
### గాల్లో తెలియాడే కరెంట్ ట్రాన్స్ఫార్మర్
### కస్టమర్లు స్టాఫ్ సేఫ్టీ పట్టించుకోని ఓనర్
### అధికారుల నిర?క్ష్యం బంపర్ ఆఫర్



**సాలూరు** :విద్యుత్ శాఖ ఆఫీసర్స్ తలుచుకుంటే ఎలాంటీ పర్మిషన్ అయినా ఇస్తారు.ఎందుకంటే వారిశాఖలోనే(పవర్)ఉంది కాబట్టి.కానీ ఏదైనా భవణానికి కరెంట్ సప్లై కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లకు తగిన జాగ్రత్తలు పాటించక లైట్ తీసుకున్న తర్వాత జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారనేది ఇక్కడ సమస్య.అలాగే వారు చేసిన పనితో మణిమేక్ ఎనీ థింగ్స్ అని మరొక్క సారి ఎళీళీజవైయ్యింది. అంతేకాకుండా నిర్లక్ష్యం నిర్లక్ష్యం నిర్లక్ష్యం విద్యుత్ శాఖ ఇంకా పోలిస్ శాఖ అలాగే మున్సిపల్ శాఖ ఎటుచూసినా నిర్లక్ష్యం గవర్నమెంట్ అన్నిశాఖల ఆఫీసర్ల నిర్లక్ష్యం ఎందుకింత సుత్తి కొట్టడం అంటారా సూటీగా పాయింట్ కి వస్తున్న సాలూరు టౌన్ నడిపొడ్డున శ్రీ బాలాజీ కట్ పీస్ సెంటర్ అనే వస్త్ర భవణం ఉంది.కరెంటు సప్లై కోసం ఏపీ ట్రాన్స్కో పర్మిషన్ తో ఆ బిల్డింగ్ పార్కింగ్ ప్లేస్ లో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఓకే సూపర్ అంతవరకుబాగానే ఉంది ఇక్కడ చిక్కాంతా కస్టమర్స్ ను ఆకర్షించే విధంగా పవర్ ట్రాన్స్ఫారే కనపడకుండా ఎంతో అందంగా మేకప్ చేసి బారీగా విద్యత్ బోర్డులు లైట్ సెట్టింగ్ పెట్టారు.ఇదిఇలా ఉంచితే అసలు కరెంట్ సప్లై చేసే ట్రాన్స్ఫార్మర్ అక్కడ ఎట్లాగా నిల్చోపెట్టారో తెలిస్తే మీరు విస్తుపోయి వావ్ అంటారు.అది నిజంగా మిరకిల్ ఎలాగో చూద్దాం క్లాత్ షోరూమ్ భవనం ముందు గోడకు అలాగే కింద నుండి ఐరన్ రాడ్స్ వర్క్ చేయించి దానిపై కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ను గాల్లో నుంచో పెట్టారు.అసలు విధ్యుత్ ట్రాన్స్ఫారే నిలబెట్టాలంటే కిందన స?

# నెల్లూరు లో టిడిపి కండువా కప్పుకున్న ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు





**డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** :వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు 37 వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్,42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా మంత్రి నారాయణ సమక్షం లో టీడీపీ కండువా కప్పుకున్నారు.

# పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలి

## -ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు





**లావేరు, ప్రజా జ్యోతి న్యూస్ :**జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నాగబాబు శ్రీకాకుళం జిల్లా పర్యటన సందరరేగా ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలంలో కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు . ఈ సందరరేగా నియోజవర్గంలోని స్థానిక సమస్యలను ,పార్టీ శ్రేణుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం తలపెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్నది ,రెట్టింపు ఉత్సాహంతో క్రియాశీలక వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం శ్రీకారం చుట్టిన సభత్వ నమోదు కార్యక్రమం తీసుకున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యేలా ఐక్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సందరరేగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయన తెచ్చిన సంక్షరంగాలను ప్రతీ గ్రామ పంచాయతీల్లో మండల నాయకులందరూ రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయక ృష? , ,జనసేన పార్టీ ఎచ్చెర్ల నియోజక వర్గ ఇంచార్జి విశ్వక్షేణ్ ,ఆముదాలవలస నియోజక ఇంచార్జి పేడాడ రామ్మోహన్, కోరాడ సర్వేశ్వరరావు , , పొగిరి సురేష్ బాబు , కణితి కిరణ్ కుమార్ ,గేదెల చైతన్య , దాసరి రాజు , బలగ ప్రవీణ్ కుమార్ , వేగులాడ దుర్గారావు , రాష్ట్ర ప్రభుత్వ వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు గరానే సత్తిబాబు , లొల్ల రాజేష్ , నిమ్మల నిబ్రమ్ , జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు దుర్యోధనరెడ్డి, హరి బెహరా , జనసేన జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, నియోజకవర్గాల ఇన్చార్జిలు, జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

# : 2026-2027 వార్షిక బడ్జెట్ అంచనాలకు, 2025-2026 సవరించిన బడ్జెట్ అంచనాలకు సభ్యులు ఏకగ్రీవం

**నెల్లూరు, డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** : 2026-2027 వార్షిక బడ్జెట్ అంచనాలకు, 2025-2026 సవరించిన బడ్జెట్ అంచనాలకు సభ్యులు ఏకగ్రీవంగా సమ్మతి తెలపడంతో ఆమోదించినట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సిఇవో శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు డివి క ృషా?రెడ్డి, నెలవల విజయశ్రీ, జడ్పీటీసీలు, ఎంపిపిలు, అధికారులు హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా ప్రజాపరిషత్ ఆదాయ వ్యయములను పద్దులవారీగా కలుపుకుని 2026-27 సంవత్సరపు బడ్జెట్ అంచనాలలో రూ.61,07,26,0 00.00లు ఆదాయంగా తీసుకుని, వ్యయముగా రూ.61,06,73 ,896. 00లు చూపించి బడ్జెట్ అంచనాలు రూపొందించారు. రూ.52,104.00 మిగులు బడ్జెట్ అంచనాలను తయారుచేశారు. వీటికి సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే 2025-26 సంవత్సరంలో సవరించిన అంచనాలలో రూ.76,45,62,703.00లు ఆదాయముగా రూ.71,98,30, 376.00లు వ్యయముగా చూపించారు. వీటికి సభ్యులు ఆమోదం తెలిపినట్లుగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. తొలుత సమావేశంలో వ్యవసాయం, జలవనరులు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఆర్‌అండ్‌బి శాఖలవారీగా సభలో చర్చించారు. ప్రధానంగా యూరియా సరఫరాను మెరుగుపరచాలని సభ్యులు కోరగా, రైతుల అవసరాల మేరకు ఈ ఏడాది యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేవని, అడిగిన వెంటనే యూరియాను సరఫరా చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి సభ్యులకు వివరించారు. అలాగే నందవరం-నందిపాడు, మర్రిపాడు-గౌరవరం, కలువాయి మండలంలో రహదారులు, పలు ప్రధాన రహదారుల మరమ్మత్తులు, నూతన రోడ్లు మంజూరుపై సభ్యులు ప్రశ్నించారు. నూతనంగా మంజూరైన




ఆరోగ్యకేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందరరేగా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ సభ్యులు సభ ద ృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను ఆయాశాఖాల అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా యూరియా సరఫరా, రహదారుల సమస్యలపై ప్రత్యేక ద ృష్టిసారించాలన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన దక్కిలి జడ్పీటీసీ కలివెల రాజేశ్వరమ్మ మ ృతికి సంతాపంగా సభ్యులందరూ మౌనం పాటించారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరుజిల్లాలోనే కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానంజిల్లా పరిషత్ సమావేశంలో కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించేలా సభ్యులు ప్రధానంగా చర్చించారు. తిరుపతిజిల్లాలో కలపడం వల్ల ఎదురయ్యే సమస్యలను సభ ద ృష్టికి తీసుకొచ్చారు. నెల్లూరుజిల్లాలోనే కొనసాగించే సభ్యుల ప్రతిపాదనలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ మేరకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయగా, ప్రభుత్వానికి నివేదిక పంపుతామని జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ తెలిపారు.

### విజయదీపిక స్టడిమెటీరియల్ ఆవిష్కరణ

విజయదీపిక స్టడీ మెటిరియల్‌ను జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. జిల్లాలోని 418 జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 20500మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించనున్నారు. పదో తరగతి లోని అన్ని పాఠ్యాంశాల సమగ్ర సమాచారంతో ఒకే బుక్‌లెట్‌గా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఈ విజయదీపికను రూపొందించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఇవో మోహన్ రావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి, జలవనరులశాఖ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, టిజిపి ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఈ ప్రసాదరావు, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, సోషల్ వెలేార్ డిడి శోభారాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై స్పష్టతేది ?

## -'కూటమిని' నిలదీసిన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

**బద్వేల్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వంలో స్పష్టత కొరవడిందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కారవుతాయని ఆశించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కూటమి పెద్దలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు తమకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంతోపాటు 12వ పిఆర్సీని అమలు చేసి తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తారని భావించారన్నారు. అయితే పిఆర్సీ అమలు సంగతి అటుంచితే, పిఆర్సీ చైర్మన్‌ను నియమించడంలో సైతం కాలయాపన చేస్తున్నారన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు కావస్తున్నా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు చెల్లించాల్సి ఉండగా కేవలం ఒక్క డిఏ తోనే సరిపెట్టడం, డి.ఏ ల కోసం సైతం పోరాటాలు చేపట్టడంతో పాటు ఆ ఒక్క డి.ఏ కోసం ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించాల్సి రావడం మంచి పరిణామం కాదన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిలను ఆరు మాసాలలోగా రోడ్ మ్యాప్ ప్రకటించి చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 8500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించిందని, మిగతా 25 వేల కోట్ల బకాయిల చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించడం తగదన్నారు. 25 ఏళ్ల పైబడి సర్వీసును పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పరీక్షలు పెట్టడం ఏ మేరకు సబబని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చట్టసవరణకు ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. టెట్ కత్తిని ఉపాధ్యాయుల మెడపై వేలాడదీస్తే ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యా బోధన జరగదనే విషయాన్ని గుర్తించాలన్నారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయబోమనే మాటకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. నిరంతరం ఏదో ఒక స్కీమ్ పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడి చేయడం మానుకోవాలని హితవు పలికారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక అమలు పేరుతో సెలవు దినాలను, ఆదివారాలను సైతం హరించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆటవిడుపు, విశ్రాంతి లేని విద్యాబోధన ఉపాధ్యాయులకే కాక, విద్యార్థుల మానసిక స్థాయికి మంచిది కాదనే మానసిక విశ్లేషకుల సూచనలను ప్రభుత్వం పట్టించుకో కపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. పాఠశాల పరిసరాల వరకు విస్తరిస్తున్న మారకద్రవ్యాలను, మత్తు పదార్థాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పై చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించేందుకు జనవరి మూడు నాలుగు తేదీలలో పశ్చిమగోదావరిలోని భీమవరంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసిం హారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.శ్రీనిఎాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిషి?రెడ్డి, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ జి.గోపీనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**మండలాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, :** పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో



తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణ జరిగితే అవినీతి మొత్తం వెలుగులోకి

## కాకాణి అండ్ బ్యాచ్ అవినీతికి అంతే లేకుండా పోయింది

## మడమనూరు పెద్దచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు నూనె లక్ష్మయ్య యాదవ్



**డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** :బండేపల్లి బ్రాంచ్ కాలువతో పాటు మడమనూరు చెరువుకు సంబంధించిన షట్టర్లు 2014-19 మధ్య బిగించినవేఅంతకు ముందు మా చెరువులకు నీళ్లు పారించుకోవాలంటే 200 మందికి పైగా రైతులం వచ్చి కాలువకు అడ్డుగా ఇసుక బస్తాలు వేసుకోవాల్సిన పరిస్థితి రేయింబవళ్లు కాలువ క్రాస్ రెగ్యులేటర్ వద్ద కాపాలా కాసేవాళ్లం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నీరు-చెట్టు కింద క్రాస్ రెగ్యులేటర్లకు షట్టర్లు నిర్మింపజేశారు 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు ఈ షట్టర్ల పనులకు ఒకటికి మూడు సార్లు బిల్లులు చేసుకోవడం దుర్మార్గం ఒక్క బండేపల్లి బ్రాంచ్ కెనాల్ పనుల పేరుతోనూ రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు దోచేశారు ఇక మిగిలిన కాలువలను కూడా చూస్తే అంతులేని స్థాయిలో అవినీతి జరిగినట్టుంది సమగ్ర విచారణ జరిగితే కాకాణి అండ్ బ్యాచ్ చేసిన అవినీతి మొత్తం బయటకు వస్తుంది.

# డ్రగ్స్ వద్దు --జీవితం ముద్దు




**బద్వేల్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** :యువతకు మహమ్మారి అయినా మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నడుం బిగిద్దామని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలు బానిసవుతున్నారని అన్నారు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి వంటి వాటికి బానిసవుతున్నారని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కాదు యువతకు చైతన్యం పరిచే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు డ్రగ్స్ గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అన్నారు అందరికి విద్య అందరికీ ఉపాధి లక్షంగా డివైఎఫ్ఐ సంఘం ముందుకు సాగడం జరుగుతుందని యూత్ అందరం కల్చర్ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడుదామని అన్నారు దీనిపై భవిష్యత్తులో బద్వేల్ పట్టణంలో సదస్సులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శంబర గ్రామంలో శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం.



**ప్రజాజ్యోతి న్యూస్, సాలూరు సాలూరుమక్కువ మండలం:** జాతరను ఘనంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చిన మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం. వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న సూచన. పోలీస్ శాఖ సమన్వయంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని ఆదేశం. జాతర ప్రాంగణం పరిసరాల్లో స్వఛతే, చెత్త సేకరణ నిరంతరం నిర్వహించాలని సూచన. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ, అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పిలుపు.

# హను-మాన్ తర్వాత ప్రశాంత్ వర్మ ప్రాజెక్టులకు బ్రేక్‌లు

## సినిమాలపై ఉత్కంఠ



ఒక్క సినిమాతో దర్శకుడు ప్రశాంత్ వర్మ రేంజ్ పూర్తిగా మారిపోయింది. 'హను-మాన్' ఘన విజయం తర్వాత ప్రశాంత్ వర్మ కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. హను మాన్ సక్సెస్‌తో ఇప్పటికి రెండు మూడు సినిమాలు సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉండగా, ఆయన మాత్రం అనౌన్స్‌మెంట్స్ వరకే పరిమితమవుతున్నట్టు కనిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (%ూజఖ%) నుంచి 'మహాకాళి', 'జై హనుమాన్', 'అధీర' వంటి భారీ ప్రాజెక్టులను అధికారికంగా ప్రకటించారు. ఇవే కాకుండా నందమూరి బాలక ృష? కుమారుడు నందమూరి మోక్షజ్ఞతో ఒక సినిమా అనౌన్స్‌మెంట్ కూడా జరిగింది. అలాగే బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌తో ఓ పాన్ ఇండియా మూవీ ప్రకటించి ఆ తర్వాత అప్‌డేట్ లేకుండానే ఆగిపోయింది. మధ్యలో ప్రభాస్‌తో 'బ్రహ్మరాక్షస్' తెరకెక్కించబోతున్నారన్న ప్రచారం కూడా గట్టిగానే సాగింది. అయితే నిర్మాతతో విభేదాల కారణంగా ప్రశాంత్ వర్మ వివాదంలో చిక్కుకోవడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి ప్రభాస్ తప్పుకున్నారని టాక్ వినిపించింది. ఇప్పటికీ 'బ్రహ్మరాక్షస్' సినిమాను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్న ప్రశాంత్ వర్మ, ఈ కథను ఎన్టీఆర్‌కు వినిపించాడన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్'ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఆ తర్వాత 'దేవర పార్ట్ 2'ను పూర్తి చేయాల్సి ఉంది. 'దేవర 2' ఆగిపోయిందనే వార్తలు వచ్చినా, ఈ సినిమాను పూర్తి చేయాలనే నిర?యంలో తారక్ ఉన్నారని సమాచారం. అంతేకాదు, తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌తో కూడా ఎన్టీఆర్ ఓ సినిమా చేయబోతున్నట్టు టాక్ ఉంది. వీటికన్నా ముందుగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'మురుగ' అనే ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. ఈ బిజీ షెడ్యూల్ దృష్ట్యా ప్రశాంత్ వర్మతో సినిమా చేయాలంటే ఎన్టీఆర్ కనీసం మూడు నుంచి నాలుగు సంవత్సరాలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ కన్నడ స్టార్ రిషబ్ శెట్టితో 'జై హనుమాన్' సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. అయితే ఈ మూవీ షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతోందని సమాచారం. అలాగే ముందే ప్రకటించిన 'మహాకాళి', 'అధీర' సినిమాల విషయంలోనూ వివాదాలు కొనసాగుతున్నాయట. దీంతో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చే తదుపరి సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందన్నదానిపై అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది



## 'అఖండ 2' సునామీ.. తొలిరోజు కలెక్షన్స్ ఎంతంటే!

నటసింహం నందమూరి బాలక ృష? మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర స ృష్టించింది. వీరి కలయికలో 2021లో విడుదలై సంచలనం స ృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్, డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ చిత్రం తొలిరోజే కలెక్షన్ల రికార్డులను తిరగరాసింది. నిర్మాణ సంస్థ అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, 'అఖండ 2' ప్రీమియర్స్‌తో కలిపి తొలిరోజు ఏకంగా రూ. 59.5 కోట్లు వసూలు చేసినట్లు తెలిపింది. ఇది బాలక ృష? కెరీర్‌లోనే ఒక సినిమా మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన మొదటి చిత్రం కావడం విశేషం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్రంలో దర్శకుడు బోయపాటి శ్రీను దేశభక్తి, ధర్మం అనే అంశాలను యాక్షన్, ఫ్యాంటసీ మేళవింపుతో చూపించారు. భారతదేశాన్ని నిర్వీర్యం చేయాలంటే ముందుగా ఇక్కడి ప్రజలకు దేవుడిపై, ధర్మంపై ఉన్న నమ్మకాన్ని చంపేయాలని శత్రుదేశం చైనా క్రూరమైన ఆలోచన చేస్తుంది. అందుకోసం ఒక భయంకరమైన వైరస్‌ను స ృష్టించి, స్వార్థపరుడైన ఒక ఇండియన్ రాజకీయ నాయకుడి (పొలిటీషియన్) సహాయంతో దానిని మహాకుంభమేళా సందర్భంగా గంగానదిలో కలుపుతుంది. దాంతో ఆ వైరస్ దేశమంతా వ్యాపించి, ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటారు. ఇదే అదనుగా, సదరు పొలిటీషియన్ చేత 'దేవుడు లేడు, నిజంగా దైవం ఉంటే ఇలాంటి ఉపద్రవం జరిగేదా?' అంటూ చైనా విస్త ృత ప్రచారం చేయిస్తుంది. దీనివల్ల ప్రజలకు దైవంపై నమ్మకం సన్నగిల్లి, ధర్మాన్ని విడిచిపెడతారు. అప్పుడే దేశాన్ని తేలిగ్గా నాశనం చేయవచ్చనేది వారి ప్రధాన వ్యూహం. మరోవైపు, ఈ వైరస్‌కు విరుగుడుగా వ్యాక్సిన్‌ని కనుక్కొంటుంది సైంటిస్ట్ జనని (హర్షాలీ మల్హోత్రా). అయితే, ఆ వ్యాక్సిన్ దేశానికి చేరకుండా చైనా విపరీతమైన విధ్వంసాన్ని స ృష్టిస్తుంది. ఈ క్రమంలో జనని ప్రమాదంలో పడుతుంది, వ్యాక్సిన్ శత్రువుల చేతికి చిక్కుతుంది. హిమాలయాల్లో ప్రాణభయంతో పరుగులు తీస్తున్న జనని ఆర్తనాదం, తపోనిష్టలో ఉన్న అఖండ (బాలక ృష?) చెవిన పడుతుంది. ఆవిధంగా, ధర్మ రక్షణ కోసం మరియు దేశ ప్రజల నమ్మకాన్ని కాపాడటం కోసం అఖండ రంగంలోకి దిగుతాడు. ఆ తర్వాత అఖండ ఆ దుష్టశక్తులపై ఎలా పోరాడాడు? ఆ ఉపద్రవాన్ని ఎలా ఆపాడు? అనేది సినిమాలోని మిగతా కథ. బాలక ృష? పవర్ ఫుల్ పరార్మెన్స్, బోయపాటి శ్రీను టేకింగ్‌తో ఈ సినిమా అభిమానులను ఆకట్టుకుంటోంది.



## మనకు చెప్పేది ఒకటి.. అక్కడ ఉండేది ఒకటి



పాప్ సింగర్ స్మిత ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవచ్చు గానీ 2000ల్లో మాత్రం 'మసక మసక చీకటిలో..' అనే ఆల్బమ్ సాంగ్‌తో సెన్సేషన్ స ృష్టించింది. ఆ తర్వాత పలు ఆల్బమ్ గీతాలు చేసింది. కాకపోతే రీసెంట్ టైంలో మాత్రం పెద్దగా బయట కనిపించట్లేదు. తాజాగా 'మసక మసక' అని సాగే కొత్త పాటతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమైపోయింది. హైదరాబాద్‌లో ఈ సాంగ్ లాంచ్.. శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్మిత.. నటిగా ఎందుకు సినిమాలు చేయడం మానేశానో మరోసారి చెప్పుకొచ్చింది. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. 'గాయనిగా నా కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు వెంకటేశ్ 'మల్లీశ్వరి'లో ఓ పాత్రలో నటించాను. అది మిస్ ఫైర్ అయింది. మనకు చెప్పేది ఒకటి అక్కడ ఉండేది ఒకటి. ఎందుకులే అని అప్పటినుంచి సినిమాలు చేయడం మానేశాను' అని స్మిత చెప్పుకొచ్చింది. స్మిత సింగర్‌గా పేరు తెచ్చుకున్నప్పటికీ నటి, యాంకర్, బిజినెస్‌ఉమన్ గానూ పేరు తెచ్చుకుంది. ఈమెకు ఓ కూతురు కూడా ఉంది. ప్రస్తుతానికైతే మళ్లీ సింగర్‌గా రీఎంట్రీ ఇచ్చే బిజిలో ఉంది. ఈ సాంగ్ ఏ మేరకు జనాల్లోకి వెళ్తుందో చూడాలి?

## గన్‌మెన్స్ మధ్య సూపర్ స్టైలిష్‌గా వెంకటేశ్..

### స్టన్నింగ్‌గా మన శంకర వరప్రసాద్ గారు లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. చిరంజీవి, వెంకీ కాంబోలో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే సాంగ్ కూడా సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందట. కాగా వెంకీ మామ రోల్ ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు అనిల్ రావిపూడి. వెంకీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. స్టైలిష్ అవుట్ ఫిట్ హెలికాప్టర్‌లో నుంచి ల్యాండింగ్ అయిన వెంకీ గన్‌మెన్స్ పహారాలో రావడం చూడొచ్చు. మేకర్స్ రిలీజ్ డేట్‌పై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ ఇవ్వనున్నారట. మొత్తానికి వెంకీ మామ నుంచి అభిమానులు, మూవీ లవర్స్ కోరుకునే ఫన్ ఉండబోతుందని తాజా లుక్ హింట్ ఇచ్చేస్తుంది. కామిక్ టైమింగ్‌లో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న వెంకీ కోసం అనిల్ రావిపూడి ఎలాంటి సీన్లు రెడీ చేశాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం ఫేం బుల్లిరాజు) కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష? ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com